జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిలా బడ్జెట్



- బీసీ వర్గాల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- మే నుంచి మొదలయ్యే సూపర్ సిక్స్ పథకాలకు భారీ కేటాయింపులు
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు రోడ్‌మ్యాప్‌గా నేటి బడ్జెట్
- 2025-26 రాష్ట్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన

**అమరావతి, మహానాడు:** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం నిత్యం పనిచేస్తోందని... దానిలో భాగంగా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి పునాదిలా నిలుస్తుందని దృఢంగా నమ్ముతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకుల విధ్వంస పాలనలో నిర్వీర్యమ్మైన వ్యవస్థలను నిలబెట్టేందుకు ప్రతి క్షణం పనిచేస్తున్నామని చెప్పిన మిగతా.. 2లో

### మీనాక్షిజీ.. మీరు ప్రవేశించింది నియంత రాజ్యంలో!



తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ

4 లో

### పెంచన్ల పంపిణీ సమయం మారింది



- ఉదయం 4, 5 గంటల నుంచి కాకుండా 7 గంటల నుంచి ఫించన్ల పంపిణీ
- పెంఛన్ల పంపిణీకి సంబంధించి కీలక నిర్ణయం

6 లో

### పింక్ బుక్‌లో అందరి చిట్టా రాసుకుంటాం



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

3 లో

## పరదాలు లేవు.. పోలీసుల అతి లేదు

- ప్రశాంతమైన వాతావరణంలో అసెంబ్లీ సమావేశాలు.
- గత ఐదేళ్లలో పాకిస్థాన్ బోర్డర్‌ను తలపించేలా అసెంబ్లీ పరిసర ప్రాంతాలు.
- ప్రజా ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా సాధారణ జనజీవనం.
- స్వేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్న జనం
- ఔరా ఎంత మార్పు అంటూ ప్రజల్లో విస్తృతమైన చర్చ

**అమరావతి:** అక్కడ నిజంగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయా? అందులోనూ బడ్జెట్ సమావేశాలా? అసలు హడావిడే లేదేంటి? బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అటుగా వెళ్తున్న సామాన్య ప్రజల మనస్సులో మెదులుతున్న ప్రశ్నలు ఇవి. వైసీపీ ఐదేళ్ల పాలనలో అసెంబ్లీ సమావేశాలు జరిగిన తీరు గుర్తుచేసుకుంటూ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

ఐదేళ్ల రాక్షస పాలనలో అసెంబ్లీ పరిసర ప్రాంతాలు పాకిస్థాన్ బోర్డర్ ను తలపించేయి. జగన్ జమానా లో అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో రోడ్లపై నర మానవుడు కనిపించడానికి వీలు లేదని ఆంక్షలు విధించారు. అసెంబ్లీ కి దాదాపు 20 కిలోమీటర్ల ముందు నుండే ఆంక్షల వలయం ప్రారంభం అయ్యేది. ఆనాడు ముఖ్యమంత్రి గా ఉన్న జగన్ తాడేపల్లి నివాసం పరిసర ప్రాంతాల్లోనూ, అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లోనూ 144 సెక్షన్ అమలులో ఉండేది. రోడ్ల పై బ్యారికేడ్లు, వేల మంది పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ టీంలు, పరదాలు, షాపులను మూసివేయించడం ఇలా ఒక్కటేంటి సామాన్యులకు చుక్కలు చూపించేవారు.

ప్రతి ఇంటి ముందు పరదా పట్టించి కానిస్టేబుల్ ను నిలబెట్టేవారు. మార్గమధ్యంలో ఉన్న షాపులు, చిన్న కిరాణా కొట్లు, టిఫిన్ సెంటర్లు అన్ని బలవంతంగా మూయించేవారు. ప్రజలు ఇళ్లు వదిలి బయటకు రాకూడదు అని ఆంక్షలు విధించేవారు. ఆనాటి ప్రభుత్వం అంత అభద్రతా భావంతో ఉండేది. కాల చక్రం గిర్రున తిరిగినట్టు ఇప్పుడు సీన్ మొత్తం మారిపోయింది.

ప్రజాస్వామ్యం ఊపిరి పీల్చుకుంది. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఆంక్షలు తొలగాయి. పరదాలు లేవు పోలీసులూ నామ మాత్రంగానే ఉన్నారు. షాపులు మూసెయ్యాలనే ఒత్తిళ్లు లేవు, బడ్జెట్ సమావేశాలు





జరుగుతున్నా, మంత్రులు, ముఖ్యమంత్రి అటుగా వెళ్తున్నా జన జీవనం మాత్రం సామాన్యంగా జరిగిపోతుంది. ఇప్పటికి ఇప్పటికి ఉన్న తేడా గమనిస్తే అందరూ షాక్ అవ్వడం ఖాయం. జగన్ హయాంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి అంటే 2847 మంది పోలీసులను రంగంలోకి దించేవారు. 144 సెక్షన్ అమలు దగ్గర నుండి ప్రతి ఇంటి వద్దా పరదాలు పట్టుకొని పోలీసులు డ్యూటీ చేసేవారు.

అడిషనల్ ఎస్పీ లు అధికారులు 7 గురు , డిఎస్పిలు- 30 మంది, సిఐ లు/ ఆర్ఐ లు - 80 మంది, ఎస్ఐ లు -150 మంది, మహిళా ఎస్ఐ లు -30 మంది, ఏఎస్ఐ లు - హెడ్ కానిస్టేబుళ్లు- 400 మంది, కానిస్టేబుళ్లు - 600 మంది, మహిళా పొలిసు కానిస్టేబుళ్లు- 200 మంది, యాంటీ నక్సల్ స్క్వాడ్- 400 మంది, ఆర్మ్ రిసర్వ్ - 300 మంది , హోమ్ గార్డ్స్ - 350 మంది, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ( ఏపి ఎస్ పి ) - 300 మంది మొత్తంగా కలిపి 2847 మందిని కేవలం అసెంబ్లీ సమావేశాల భద్రత కోసం వినియోగించేవారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. బయటకు కనిపించే పోలీసింగ్ తగ్గించి టెక్నాలజీ వినియోగం ద్వారా మెరుగైన భద్రత కల్పించాలని దానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పడంతో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో సాధారణ వాతావరణం కనిపిస్తుంది.

ప్రజా ప్రభుత్వంలో కేవలం 525 మందితో భద్రత కల్పిస్తున్నారు. అడిషనల్ ఎస్పీ లు అధికారులు 3 గురు , డిఎస్పిలు- 8 మంది, సిఐ లు/ ఆర్ఐ లు - 14 మంది, ఎస్ఐ లు - 15 మంది, ఏఎస్ఐ లు - హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు- 150 మంది,మహిళా పొలిసు కానిస్టేబుళ్లు- 23 మంది, ఆర్మ్ రిసర్వ్/ ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ( ఏపి ఎస్ పి ) - 211 మంది , హోమ్ గార్డ్స్ - 101 మంది మొత్తంగా - 525 మంది మాత్రమే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో భద్రతకు వినియోగిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భద్రత కంటే 81.6 శాతం తక్కువ మంది పోలీసులతోనే ప్రజా ప్రభుత్వం ఇప్పుడు భద్రతా ఏర్పాట్లు చేసింది.

దీనితో చుట్టు పక్కల గ్రామాల వారు, ఉద్యోగులు, కాలేజ్ కి వెళ్లే విద్యార్థులు, కార్మికులు, రైతులు, ప్రజానీకం ఆనందాన్ని వ్యక్తం చేసున్నారు. గతంలో మా ఇంటికి మేము వెళ్ళాలి అన్నా, ఇంటి నుండి బయటకు రావాలి అన్నా పోలీసులు ఒప్పుకునేవారు కాదు, అనేక ఆంక్షలు పెట్టేవారు ఇప్పుడు అటువంటి ఇబ్బందులు ఏమి లేవు, స్వేచ్ఛగా రోడ్ల మీద తిరగగలుగుతున్నాం అంటూ ప్రజాప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.



## రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు

**అమరావతి, మహానాడు:** మొత్తం రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్‌ను రూపొందించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఇందులో వ్యవసాయానికి రూ.48,340 కోట్లు, వయబులిటీ గ్యాఫ్ ఫండ్ రూ.2 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎస్సీల గృహ నిర్మాణానికి రూ.50 వేలు, ఎస్టీల గృహ నిర్మాణానికి రూ.70 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. మరోవైపు ఎన్టీఆర్ వైద్య భరోసాకు రూ.31,613 కోట్లు కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు.

### ఏ శాఖకు ఎంత కేటాయించారంటే..

- పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు
- వైద్యారోగ్య శాఖకు రూ.19,260 కోట్లు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.18,848 కోట్లు
- జలవనరుల అభివృద్ధికి రూ.18,020 కోట్లు
- మున్సిపల్ అండ్ పట్టణాభివృద్ధికి రూ.13,862 కోట్లు
- విద్యుత్ శాఖకు రూ.13,600 కోట్లు
- వ్యవసాయానికి రూ.11,636 కోట్లు
- సాంఘిక సంక్షేమానికి రూ.10,909 కోట్లు
- ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు రూ.10,619 కోట్లు
- రవాణా శాఖకు రూ.8,785 కోట్లు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్‌షిప్పులకు రూ.3,377 కోట్లు
- పురపాలక శాఖకు రూ.13,862 కోట్లు,
- స్వచ్ఛ ఆంధ్ర కోసం రూ.820 కోట్లు
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ రాయితీలు రూ.300 కోట్లు
- ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు
- మనబడి పథకం కోసం రూ.3,486 కోట్లు
- తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు
- అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు
- దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు
- రోడ్ల నిర్మాణం, మరమ్మతులు రూ.4,220 కోట్లు
- బాల సంజీవని పథకం కోసం రూ.1,163 కోట్లు
- పోర్టులు, ఎయిర్‌పోర్టుల కోసం రూ.605 కోట్లు

మిగతా.. 2లో



త్వరలో హెల్త్ టూరిజం పాలసీ 04



అందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా 04



మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కి కేంద్రం గ్రీన్ సిగ్నల్ 04



కిషన్ రెడ్డి సైంధవ పాత్ర 03



బద్రీనాథ్‌లో విరిగిపడ్డ మంచు చరియలు 03



బడ్జెట్ బుక్‌లో కలర్ ఎక్కువ...కంటెంట్ తక్కువ 03

### మార్చి నెల చివరి నాటికి

## నామినేటెడ్ పదవుల భర్తీ

- మహానాడు నాటికి పార్టీ కమిటీల పూర్తి
- పక్కన తిరిగేవారిని కాదు...పార్టీ కోసం పనిచేసేవారిని రికమండ్ చేయండి
- పార్టీలో ఏ స్థాయి నేతైనా కుటుంబ సాధికార సారథిలో ఉండాలి
- సుదీర్ఘ రాజకీయాల్లో ఉండాలంటే నిత్యం ప్రజల్లో ఉండాలి
- ప్రత్యర్థులకు అవకాశం కలిగేలా ఎమ్మెల్యేలు, ఎంపీలు మాట్లాడొద్దు
- వివేకా హత్య ఘటన కుట్ర రాజకీయాలకు ఒక కేస్ స్టడీ
- కుట్ర, మోసం, ఫేక్ రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకున్న వాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలి
- టీడీపీ ఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు కీలక సూచనలు చేసిన సీఎం



**అమరావతి:** మార్చిలోగా నామినేటెడ్ పదవులు, మే నెలలో జరిగే మహానాడు నాటికి పార్టీ కమిటీలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నామినేటెడ్ పదవులకు ఎమ్మెల్యేలతో తిరిగే వారిని కాకుండా, పార్టీ కోసం కష్టపడ్డవారిని ఎంపిక చేయాలని సూచించారు. ఆలయ కమిటీ ఛైర్మన్, ఏఎంసీలు కమిటీలు మార్చిలోపు పూర్తి చేస్తామని అన్నారు. సమర్థులకే కో-ఆపరేటివ్ అధ్యక్ష పదవులు ఇవ్వాలని, ఎమ్మెల్యేలు, ఎంపీలు నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదనలు పోర్టల్‌లో వెంటనే పెట్టాలని, మీరు ఇవ్వాల్సిన డాటా మిగతా.. 2లో

## దేశ రక్షణకు ఇంజనీర్లను తయారు చేద్దాం

- హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలి
- హైదరాబాద్ గచ్చిబౌలీలో విజ్ఞాన్ వైభవ్ - 2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉంది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. బీడీఎల్, డీఆర్ డీఓ, మిదాని, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయి.

ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయి. దేశాన్ని రక్షించడంలో మన హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసుకున్నాం.

తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి ఏటా లక్షకు పైగా





ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నాం. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. మిగతా.. 2లో





## మోదీని గద్దె దించే వరకు కష్టపడాలి

- మన సక్సెస్ స్టోరీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు విశ్రమించవద్దు
- టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** మీనాక్షి నటరాజన్‌గారి లాంటి వారిని ఇంచార్జ్‌గా నియమించినందుకు రాహుల్‌గాంధీకి కృతజ్ఞతలు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. ఇది నిరంతర ప్రక్రియ. ఒకరోజుతో ముగిసేది కాదు. ఎప్పటికప్పుడు మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, మార్చి 2025 ||

# బడ్జెట్‌లో ఎన్నికల హామీలకు పెద్దపీట : లంకా దినకర్



**విజయవాడ, మహానాడు:** విద్య, వైద్య , వ్యవసాయం, అభివృద్ధి, సామాజిక సంక్షేమ ప్రాధాన్యతతో వికసిత భారత్ లో స్వర్ణాంధ్రను భాగస్వామ్యం చేసే బడ్జెట్ ఇది.. గత ప్రభుత్వ విధ్వంసం ఆనవాళ్లను చెరిపే స్వర్ణాంధ్ర సాధన పూర్తిస్థాయి తొలి బడ్జెట్ 2025 – 26 ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారని 'ఇరవై సూత్రాల' చైర్మన్ లంకా దినకర్ అన్నారు.

ఇంకా, ఆయన ఏమన్నారంటే.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం బడ్జెట్ తో సంబంధం లేకుండా స్వయం వనరుల కల్పన ద్వారా పూర్తీ అని చెప్పడం ద్వారా గత ప్రభుత్వం నిధులు లేవని చేసిన ప్రచారం తప్పని తేలింది. ఎన్నికల హామీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి విద్యార్థి తల్లికి 15 వేలు " తల్లికి వందనం కోసం 9,407 కోట్లు కేటాయించడం ఎన్నికల హామీ నిలబెట్టుకోవడమే. రైతులకు "అన్నదాత సుఖీభవ " క్రింద కేంద్రం ఇచ్చే 6 వేలు కలుపుకొని 20 వేలు పెట్టుబడి సహాయం కోసం 6,300 కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేయడాన్ని ఆహ్వానిస్తున్నాం. ఉచిత వ్యవసాయ విద్యుత్ 12,773 కోట్లు కేటాయించడం శుభపరిణామం.

# రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు

**మొదటి పేజీ తరువాయి..**

- చేనేత, నాయీ బ్రాహ్మణుల ఉచిత విద్యుత్‌కు రూ.450 కోట్లు
- RTGSకు రూ.101 కోట్లు
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రూ.27,518 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,300 కోట్లు
- పోలవరం కోసం రూ.6,705 కోట్లు
- జల్‌జీవన్ విషన్‌కు రూ.2,800 కోట్లు
- వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు
- పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు
- బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు
- ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
- అల్పసంఖ్యాక వర్గాలకు రూ.5,434 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల కోసం రూ.4,332 కోట్లు
- వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
- పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు
- ఆర్ అండ్ బీకి రూ.8,785 కోట్లు
- యువజన, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు
- తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు
- నవోదయ 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు
- రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు రూ.500 కోట్లు
- ధరల స్థిరీకరణ నిధికి రూ.300 కోట్లు
- ITI, IITల కోసం రూ.210 కోట్లు
- దీన్‌దయాళ్ అంత్యోదయ యోజనకు రూ.745 కోట్లు
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10కోట్లు
- ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.62 కోట్లు
- ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ. 11,314 కోట్లు
- మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు
- ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌కు రూ.400 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు.

రాజధాని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కిస్తున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి మళ్లీ గాడిలో పడిందన్నారు. అన్ని రంగాలు మళ్లీ బలం పుంజుకుంటున్నాయని చెప్పారు. సేవల రంగంలో 11.7 శాతం వృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. పెన్షన్లను రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, దీపం పథకం ద్వారా అర్హులకు 3 ఉచిత సిలిండర్లు, 204 అన్న క్యాంటీన్లను ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేలు, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, రూ.25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా కల్పించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

# రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునాదిలా బడ్జెట్

**మొదటి పేజీ తరువాయి..**

ముఖ్యమంత్రి ఆర్థిక సవాళ్లు ఉన్నా... 8 నెలల కాలంలోనే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, దీపం వంటి పథకాలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిక పథకాల్లో 74 పథకాలను ఇప్పటికే ప్రారంభించాం అన్నారు.

### రాష్ట్ర గతిని మార్చే బడ్జెట్

బడ్జెట్ అంటే కేవలం ఆయా శాఖలకు చేసే కేటాయింపులుగానే చూడకుండా, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అవసరమయ్యే విధంగా కేటాయింపులు జరిపాం. రాష్ట్ర గతిని, స్థితిని మార్చే సానుకూల, ప్రగతిశీల బడ్జెట్‌ను ప్రజల ముందు ఉంచాం. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించాం. రూ.3,22,359 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్... స్వర్ణాంధ్ర – 2047 విజన్‌లోని 10 సూత్రాల లక్ష్య సాధనకు వారధిగా నిలుస్తుంది. పేదరిక నిర్మూలనలో భాగంగా పెద్ద ప్రాజెక్టుల మూలధన వ్యయం కోసం వయబులిటీ గ్యాప్ ఫండ్ కింద రూ.2,000 కోట్లు కేటాయించాం. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్తగా అభివృద్ధి పనులు చేపడతాం.

### సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యత

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో సహేతుక కేటాయింపులు జరిపాం. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు కేటాయించాం.

### బీసీలకు బాసటగా బడ్జెట్ కేటాయింపులు

బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడంలో మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న వెనుకబడిన తరగతులైన బీసీ సోదరుల సంక్షేమానికి రూ. 47,456 కోట్లు ఈసారి బడ్జెట్‌లో కేటాయించాం. ఆదరణ–3 పథకం అమలుకు రూ. 1,000 కోట్లు ఇవ్వడం ద్వారా మళ్లీ బీసీలకు అండగా నిలిచాం. ఎవరూ ఎప్పుడూ ఇవ్వని విధంగా బీసీ వర్గాల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు అందించి తోడుగా నిలిచేందుకు కూడా నిర్ణయం తీసుకున్నాం. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు రూ.20 వేలు ఈ ఏడాది నుంచి ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు ఆర్థిక సాయం కింద రూ. 230 కోట్లు కేటాయించాం.

### రైతన్నకు అండగా నిలిచేలా బడ్జెట్

దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని నిలబెట్టేందుకు రూ. 48,341 కోట్లు కేటాయించాం. అత్యంత కీలకమ్మైన జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు కేటాయించాం. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కీలకమ్మైన విద్యాశాఖకు రూ. 34,311 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ. 20,218 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి 8,159 కోట్లు, మ్మైనారిటీ సోదరుల కోసం రూ. 5,434 కోట్లు కేటాయించాం.

### అభివృద్ధి ఆగదు

అభివృద్ధి ఉంటేనే ఆదాయం వస్తుంది... ఆదాయం ఉంటేనే సంపూర్ణ సంక్షేమం అందించగలుగుతాం. అందుకే అభివృద్ధి పనులకు కూడా ఎక్కడా తగ్గకుండా కేటాయింపులు జరిపాం. రహదారులకు రూ.8,785 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ. 3156 కోట్లు కేటాయించాం. పోలవరం, జల్ జీవన్ మిషన్, స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలకు సమృద్ధిగా నిధులు కేటాయించాం.

### ప్రతిక్షణం, ప్రతిగంటా ప్రజల కోసం

ప్రతిక్షణం, ప్రతిగంటా, ప్రతిరోజూ ప్రజల కోసం ఆలోచించే మీ ప్రభుత్వం మీ అవసరాలు, ఆకాంక్షలు తీర్చేందుకు ఈ బడ్జెట్‌ను తీసుకువచ్చింది. మీ అందరి సహకారంతో స్వర్ణాంధ్ర – 2047 విజన్ కలను నిజం చేసుకునే క్రమంలో 2025–2026 బడ్జెట్... ఆ లక్ష్యాల దిశగా మార్గాన్ని చూపిస్తుందని నమ్ముతున్నాను. మొత్తంగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ సంతృప్తిని ఇచ్చింది.

# మార్చి నెల చివరి నాటికి నామినేటెడ్ పదవుల భర్తీ

**మొదటి పేజీ తరువాయి..**

మీరు ఇవ్వకుండా పదవులు అంటే కుదరదని అన్నారు.

పనిచేసిన వారికి గుర్తింపు ఇచ్చేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. ఎప్పుడూ లేని విధంగా పార్టీ సభ్యత్వాలు కూడా కోటి దాటాయన్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో శుక్రవారం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం కీలక సూచనలు చేశారు.

'నేను రుణపడి ఉంది కార్యకర్తలకే. వారి ప్రాణాలు తీసినా, వేధించినా, కొట్టి కేసులు పెట్టినా పార్టీతోనే ఉన్నారు. కేడర్‌ను కాపాడుకోవడం మన బాధ్యత. నియోజక వర్గాల్లో కార్యకర్తలు, నేతలతో సమావేశాలు నిర్వహించండి. పంచాయతీ కమిటీలు, మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలతో సమావేశం నిర్వహించాలి. కార్యకర్తలను ఎంపవర్ చేస్తే మీకు తిరుగుండదు. మనల్ని నమ్ముకున్న వారిని మనం గౌరవించాలి. టీడీపీకి బీసీలు వెన్నెముకగా ఉంటూ వస్తున్నారు. అందుకే ఎస్టీ, ఎస్సీలతో పాటు బీసీలకు కూడా ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా ఇవ్వబోతున్నాం. దీనికి రూ.2 వేల కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని అధికారులు చెప్పారు...ఎంతైనా పర్వాలేదని ఈ నిర్ణయం తీసుకున్నాం.' అని సీఎం అన్నారు.

### కసరత్తు చేసి బడ్జెట్ రూపకల్పన

ఎంతో కసరత్తు చేసి బడ్జెట్ ప్రవేశపెట్టాం. సూపర్–6 హామీల అమలకు ప్రాధాన్యం ఇచ్చాం. పెన్షన్లకే ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈ కార్యక్రమాలన్ని నెలలో మొదటి తేదీన ప్రజల్లోకి వెళ్లి వివరించాలి. త్వరలో ఎమ్మెల్యేలతో ముఖాముఖి నిర్వహిస్తా. మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలవాలి అనుకుంటే ప్రతిష్టను పెంచుకోవాలి. కేంద్ర మంత్రులు కూడా నెలకు రెండుమూడు సార్లు జిల్లాలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పుడు మనం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా ప్రజల్లో చర్చించాలి. అన్నదాత, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించాం. మే నుంచి వాటిని అమలు చేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇవ్వబోతున్నాం. విధి విధానాలు తయారు చేశాక మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం కూడా అమలు చేస్తాం.

### 2029 నాటికి ప్రతి ఇంటికి నీరు, గ్యాస్, ఇంటర్‌నెట్

టీడీపీ, జనసేన, బీజేపీ సొంత అవసరాల కోసం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్ర అవసరాల కోసమే మూడు పార్టీలు కలిసి పని చేశాయి. 1998లో కూడా టీడీపీ మద్దతుతో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడు కూడా కేంద్రంలో కూడా టీడీపీ ఎంపీలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ పట్ల గౌరవం మరింత పెరిగింది. కేంద్రం కూడా రాష్ట్రానికి అన్ని విధాలా సహకారం అందిస్తోంది. కేంద్రంతో మంచి సమన్వయంతో ముందు కెళ్తున్నాం. నేను మిమ్మల్ని కోరేది ఒకటే...మంచి ఆలోచనలు చేయండి. మీ నియోజకవర్గాన్ని ఏ విధంగా బాగు చేస్తారో ప్రణాళికా పత్రం రూపొందించుకోండి. 2029 నాటికి ప్రతి ఒక్క కుటుంబానికి ఇల్లు, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, పీఎం సూర్యఘర్, పైపుద్వారా గ్యాస్ సరఫరా, మరుగుదొడ్డి, ఇంటర్నెట్ అందిచాల్సి ఉంది. ప్రతి గ్రామంలో రోడ్లు, లైట్లు, చెత్త సేకరించి పోల్యూషన్ లేకుండా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం.

### జగన్ కుట్రలను నాడు ఇంటిలిజెన్స్ కూడా పసిగట్టలేకపోయింది

2019 ఎన్నికల ముందు మాజీమంత్రి వివేకానందరెడ్డిని హత్య చేసి గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం చేశారు. వివేకా హత్య ఘటనను మనం లోతుగా అర్థం చేసుకోవాలి. రాజకీయాల్లో ఉండే క్రిమినల్స్ ఆలోచనలు ఎలా ఉంటాయో, కుట్రలు ఎలా ఉంటాయో ఆ ఘటన మనకు తెలియజేస్తుంది. వివేకా హత్యకు గురైతే గుండెపోటు అని సాక్షిలో బ్రేకింగ్ న్యూస్ వేశారు. మేం కూడా వాస్తవమేమో అనుకున్నాం. ప్రభుత్వంలో ఉన్న వాళ్లు పట్టించుకోలేదు...నేను కూడా పట్టించుకోలేదు.

ఎన్నికల సమయం కావడంతో నాడు మనం కూడా టికెట్ల కేటాయింపుపై కసరత్తు చేస్తున్నాం. నిజంగా గుండెపోటు ఏమో అని ముందుగా అనుకున్నాం. హత్య జరిగిన రోజున హైదరాబాద్‌లో తెల్లవారుజామున 5 గంటలకు మేనిఫెస్టో తయారు చేస్తున్నామని అజయ్ కల్లం చెప్పారు. ఆ సమయంలో ఫోను వస్తే జగన్ పైకి వెళ్లి మాట్లాడొచ్చి చిన్నాన్న చనిపోయారని చెప్పి సమావేశం కొనసాగించారని చెప్పారు. హత్య చేశాక ప్లాన్ ప్రకారం బెడ్ రూమ్, బాత్రూమ్‌లో రక్తం లేకుండా శుభ్రం చేశారు. రక్తం మరకుల, దాడి ఆనవాళ్లు ఉండడంతో ఆయన కుమార్తె సునీతారెడ్డి పోస్టుమార్టం చేయాలని ఎస్పీని అడిగారు.

దీంతో మళ్లీ వాళ్లు గొడ్డలి పోటు అని...అది మనం చేయించామని ఆరోపణలు చేశారు. అధికార పార్టీ నేతలు చంపారని ప్రచారం చేశారు. సాయంత్రానికి జగన్ వచ్చి మా నాన్నను చంపారు, ఇప్పుడు బాబాయిని కూడా చంపారు అని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కావడంతో రాజకీయ లబ్ధికోసం నీచమైన ఆరోపణలు చేశారు. మరుసటిరోజున సాక్షిలో నా చేతిలో కత్తిపెట్టి నారాసుర రక్త చరిత్ర అని పెద్ద వార్త రాశారు. హత్య గురించి ఎక్కడా ఎవరూ మాట్లాడకుండా, వాస్తవాలు బయటకు రాకుండా వాళ్లే కోర్టుకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్నారు.

ఎన్నికల ముందు సీబీఐ దర్యాప్తు కావాలన్న జగన్.... అధికారం వచ్చిన తర్వాత సీబీఐ విచారణ అవసరం లేదని చెప్పారు. అప్పుడు సునీతారెడ్డికి పూర్తి అనుమానం వచ్చి పోరాటం మొదలుపెట్టారు. ఆ హత్య, పరిణామాలు కూడా నాటి ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలకు ఒక ప్రధాన కారణం అయ్యింది. ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా వారి కుట్రలను పసిగట్టలేక పోయింది. కుట్రలను అంచనా వేయలేక నాడు నష్టపోయాం. ఏ మాత్రం అలెర్ట్ గా ఉన్నా నాడు నిందితులను అరెస్టు చేసేవాళ్లం.

మళ్లీ మొన్నటి ఎన్నికల ముందు గులకరాయి నాటకం ఆడారు. దాన్ని గట్టిగా తిప్పి కొట్టాం. దీంతో వాళ్ల డ్రామాలు జనం నమ్మలేదు. ఇటీవల జగన్ ఇంటి ముందు గడ్డి తగలబడింది. దానిపై వైసీపీ నేతలు నానాయాగీ చేశారు. సీపీ ఫుటేజీ ఇవ్వండి అంటే లేవు, అవి డమ్మీవి అని మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో క్రిమినల్స్ వస్తే ఇలాంటి ఘటనలే జరుగుతాయి. క్రిమినల్ ఆలోచనలతో ఉన్న వాళ్లు నిత్యం ఇదే తీరుతో వ్యవహరిస్తారు.

మనం ఇలాంటి వారి కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాళ్ల రాజకీయ సిద్ధాంతమే కుట్రలు, ఫేక్ అయినప్పుడు మనం వాటిని నిరంతరం తిప్పి కొట్టాలి. ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రాను అని నా జీవితంలో చూడలేదు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడకుండా ప్రతిపక్ష హోదా కావాలని గోల చేస్తున్నారు. అందుకే మీరు చిన్నపొరపాటు మాట మాట్లాడినా దాన్ని పార్టీకి అంటగడతారు.

### అప్పుడప్పుడు అన్నక్యాంటీన్‌లు సందర్శించాలి

ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు అండగా నిలబడాలి. లేదంటే వారికి సమయం వచ్చినప్పుడు ప్రజలు మిమ్మల్ని ప్రశ్నిస్తారు. మరో 2 నెలల్లో రోడ్లపై గుంతలు లేకుండా చేస్తాం. ఇప్పటికే 80 శాతం మేర పనులు పూర్తయ్యాయి. వాట్సాప్ గవర్నెన్స్ గురించి మాట్లాడటం కాదు. వినియోగించుకోవాలి. ఇప్పటికే 161 సేవలు తీసుకొచ్చాం. వాటిని 500కు పెంచుతాం. దీనిపై మీరు కూడా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలి.

ధృవపత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగడానికి ముగింపు పడుతుంది. అప్పుడప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు అన్నక్యాంటీన్‌లకు కూడా వెళ్లండి. ఎండాకాలం వస్తోంది. నీటి సమస్య లేకుండా చూడాలి. దీనికోసం యాప్ కూడా తీసుకొస్తాం. ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చాలి. డయేరియా లేకుండా చర్యలు తీసుకోవాలి. కేంద్రం రూ.27 వేల కోట్లు జల్ జీవన్ మిషన్‌కు కేటాయించింది. ఏపీలో ప్రతి ఇంటికి నీరివ్వాలంటే అదనంగా రూ.55 వేల కోట్లు కావాలి.

# మోదీని గద్దె దించే వరకు కష్టపడాలి

**మొదటి పేజీ తరువాయి..**

సమస్యలను పరిష్కరించు కుంటూ ముందుకు వెళ్లాలి.

పార్టీ జెండా మోసినవారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ కోసం కష్టపడినవారికే నామినేటెడ్ పదవులు ఇచ్చాం.సుదీర్ఘకాలంగా పని చేసినవారికి కొంతమందికి అవకాశాలు రాలేదు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉంది. రాబోయే రోజుల్లో వారికి తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తాం. వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాల్సి ఉంది.

మార్చి 10 లోగా అన్ని జిల్లాల్లో నియామకాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రులకు ఆదేశాలు ఇస్తున్నాం. పదవులు వచ్చిన వారూ పార్టీ కోసం కష్టపడాలి. పనితీరు సరిగా లేని వారికి రిన్యూవల్ ఉండదు. మంచిని మైక్ లో చెప్పండి. చెడును చెవిలో చెప్పాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.

రూ.4200 కోట్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేసింది. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచడంతోపాటు భూమిలేని పేదల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నాం. మన సక్సెస్ స్టోరీని మనమే చెప్పుకోవాలి. మన ప్రభుత్వం కులగణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది.

పెద్ద పెద్ద విమర్శకులు కూడా మన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. మన సక్సెస్ స్టోరీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దేశంలోనే అత్యధిక విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్న రాష్ట్రం తెలంగాణ. ఇది మన చిత్తశుద్ధికి నిదర్శనం. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకుంటున్నాం. దేశానికి మేం ఒక కొత్త మోడల్ ను క్రియేట్ చేస్తున్నాం. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనమంతా కసితో పనిచేయాలి. మోదీని గద్దె దించే వరకు మనం కష్టపడాలి. రాహుల్ గాంధీ పట్టుదలతోనే కులగణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయగలిగాం. రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే ఇన్ని చేయగలిగితే దేశంలో కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొస్తే ఇంకెన్ని చేయొచ్చు. దేశ ప్రజలకోసం రాహుల్ గాంధీ గ్రామగ్రామాన తిరుగుతున్నారు. అలాంటి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు విశ్రమించొద్దు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఎజెండాగా పని చేయాలి.

# దేశ రక్షణకు ఇంజనీర్లను తయారు చేద్దాం

**మొదటి పేజీ తరువాయి..**

దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యం. స్వాతంత్ర్యానికి ముందు కూడా, తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఎఎల్, మిదాని, డీఆర్డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. గతంలో మీతో చర్చించినట్టుగా హైదరాబాద్–బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటిం చాలి. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయి. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయి.

అందుకోసం మీ సహకారం, మద్దతు అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు మేము ప్రయత్నిస్తాం.



# గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయింపు హర్షణీయం

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు, మహానాడు:** రాష్ట్ర బడ్జెట్లో గుంటూరు ఛానల్ కు నిధులు కేటాయింపు పై గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం గుంటూరులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గుంటూరు పార్లమెంట్లో 50 ఏళ్ల కల అయిన గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణ కోసం టిడిపి ప్రభుత్వం 2014 – 19 మధ్యలోనే బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించింది. తిరిగి మేం మళ్లీ వచ్చిన తర్వాత గడిచిన ఎనిమిది నెలల కాలంలో మరిన్ని వివరాలు సేకరించి, నూతనంగా డి పి ఆర్ లు తయారు చేయించి, నిధులు కేటాయింపజేయడంలో విజయవంతం అయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు ధూళిపాల నరేంద్ర కుమార్, మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు.



దర్శి పట్టణంలో మహా శివుని రథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో టీడీపీ దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువతనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని, స్వామివారి రథాన్ని లాగారు.

# పర్యాటక రంగానికి బడ్జెట్‌తో ఊపు!

- ఆంధ్రప్రదేశ్ హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్వీ స్వామి



**విజయవాడ, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం – 2024-29 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదాను కల్పించడం, అత్యంత పర్యావరణ ప్రమాణాలతో కూడిన ప్రతిష్ఠాత్మక బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ ను రుషికొండ బీచ్ నిలుపుకుందని ఆంధ్రప్రదేశ్ హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్వీ స్వామి ఆనందం వ్యక్తం చేశారు. అఖండ గోదావరి, గండికోట వంటి ఐకానిక్ పర్యాటక ప్రాజెక్టులు పర్యాటకానికి అగ్రశ్రేణి గమ్యస్థానంగా రాష్ట్రం ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్నాయన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హెూటల్స్ స్వచ్ఛతా ప్రమాణాలకు గ్రీన్ లీఫ్ రేటింగ్ లాడ్జీలు, యితర ఆతిద్య సౌకర్యాలకు ర్యాంకింగ్ వ్యవస్థ ను ఏర్పాటు చేయటం. హెూటల్స్కు జీఎస్టీ, విద్యుత్, రిజిస్ట్రేషన్ రుసుంల్లో రాయితీలు ఇచ్చేలా చర్యలు తీసుకురావడం విశేషమన్నారు. బడ్జెట్ లో యువజన, పర్యాటక, సాంస్కృతిక శేఖకు రూ. 469 కోట్లు కేటాయింపులు, దానిలో సగం పైగా నిధులు ఒక్క పర్యాటక రంగానికే కేటాయింపు గొప్ప విషయమన్నారు.

# పల్లె ప్రజల ప్రగతే లక్ష్యం!

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ. 18,847 కోట్లు
- జల్‌జీవన్ మిషన్ ద్వారా 95.44 లక్షల గ్రామీణ గృహాలకు మంచినీరు
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**వెలగపూడి, మహానాడు:** గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఏపీ శాసనసభలో 2025–26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 95.44 లక్షల గ్రామీణ గృహాలకు మంచినీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు



వివరించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 18,847 కోట్ల రూపాయల కేటాయింపును మంత్రి ప్రతిపాదించారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మార్గదర్శకత్వంలో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని మంత్రి పయ్యావుల తెలిపారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాటను ఎంచుకున్నారని గుర్తు చేశారు. తమను తాము కాపాడుకుంటూ రాష్ట్ర రాజధానిని కూడా కాపాడుకునేలా అమరావతి రైతులు చేసిన పోరాటాన్ని మరువలేమని వ్యాఖ్యానించారు. రాజధాని పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, మార్చి 2025



# బడ్జెట్ బుక్‌లో కలర్ ఎక్కువ...కంటెంట్ తక్కువ

- హామీల అమలుకు కేటాయింపులు లేవు
- అప్పులపైనా కూటమి పార్టీల అబద్దాల కుట్ర బయటపడ్డాయి
- మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆగ్రహం



**తాడేపల్లి:** రాష్ట్ర బడ్జెట్ బుక్ చూస్తే కలర్ ఎక్కువ. కంటెంట్ తక్కువ కనిపిస్తోందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు బడ్జెట్ లో చేసిన అరకొర కేటాయింపులు చూస్తే ఆశ్చర్యం కలుగుతోందని అన్నారు. ఇప్పటి వరకు గత ప్రభుత్వం చేసిన అప్పులు అంటూ చేసిన దుష్ప్రచారం బడ్జెట్ లెక్కల సాక్షిగా బయటపడిందని అన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వీటిల్లో బడ్జెట్ అంచనా వ్యయం రూ.3,22,359 కోట్లు, రెవెన్యూ రాబడి రూ.2,17,976 కోట్లు, అప్పు రూ.1,04,382 కోట్లుగా చూపించారు. ఇది కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో బడ్జెట్. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి సందర్భంలోనూ గత ప్రభుత్వం అంటూ వైయస్ఆర్ సీపీపై దూషణలకు పాల్పడుతోంది. ఈ బడ్జెట్ ప్రసంగం చూస్తే గత ప్రభుత్వం గురించి 25 సార్లు, విధ్వంసం గురించి మరో 10 సార్లు ప్రస్తావించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసి పదినెలలు అవుతోంది, ఇకనైనా ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు గురించి ఇకనైనా చెప్పాల్సిన అవసరం లేదా? ఎన్నికలు జరిగిందే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలపై. ప్రతి ఇంటికి తిరిగి హామీలను పదేపదే చెప్పి ప్రజలను నమ్మించారు.

సూపర్ సిక్స్ హామీల అమలును చూస్తే తొలి ఏడాది బడ్జెట్ లో ఎలా మొండిచేయి చూపించారో అలాగే ఈ బడ్జెట్ లో కూడా చేశారు. దీపం పథకం కింద అర్ధదీపం, పావుదీపం అమలు చేశారు. మరోవైపు కూటమి ప్రభుత్వం చేసినంత అప్పు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయలేదు. ఒక్క ఏడాదిలోపే రూ.1.19 కోట్లు అప్పులు చేశారు. 1995 నాటి పరిస్థితిని ఉద హరిస్తూ, జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నామని ఆర్థిక మంత్రి వాపోయారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో 1995లో మిగులు బడ్జెట్ ఉంది. ఏ లెక్కల ప్రకారం ఆర్థిక మంత్రి అలా చెప్పారో అర్థం కావడం లేదు.

గత బడ్జెట్ లో 63 పేరాల్లో కేవలం రెండు పేరాల్లో ఒక లైన్ లో 'సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ - ప్రధాన మంత్రి కిసాన్ పథకం కింద అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం ప్రకటించిందని' రాశారు. కానీ ఈ రాష్ట్రంలో ఒక్కరికైనా ఈ పథకం కింద లబ్ధి చేకూరిందా?

అప్పుల గురించి మాట్లాడుతూ 2024, మార్చి 31 నాటికి అప్పు 3,75,295 కోట్లు ఉంది. ప్రభుత్వ అప్పు రూ. 4,38,278 కోట్లు, పబ్లిక్ అకౌంట్స్ లైబిలిటీస్ రూ. 80,914 కోట్లు, కార్పోరేషన్ అప్పులు రూ.2,48,677 కోట్లు, సివిల్ సప్లయిస్ రూ.36,000 కోట్లు, విద్యుత్ సంస్థలు రూ.34,267 కోట్లు, రూ.1,13,000 కోట్లు కాంట్రాక్టర్ లకు , ఎంప్లాయిస్ కు రూ.21,000 కోట్లు, మొత్తం కలిపి రూ.9,74,556 కోట్లు అప్పులు ఉన్నాయని ముఖ్యమంత్రి తన ప్రజంటేషన్‌లో వెల్లడించారు. అంతకు ముందు వైయస్ఆర్సీపీ రూ.14 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఎలా మాపై విషప్రచారం చేశారు?

సంపద సృష్టి అంటూ చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నారు. పదినెలల్లో మైనస్ 0.01 శాతం వృద్ధిలో ఉన్నారు. వైయస్ఆర్ సీపీ కి పాలన చేతకాదు అంటూ విమర్శలు చేశారు. మరి ఈ పదినెలల్లో మీరు చేసింది ఏమిటి? స్థూల ఉత్పత్తి బాగుంటే, రెవెన్యూ రాబడిలో వృద్ధి కనిపిస్తుంది. 2024లో అంటే ఏప్రిల్ నుంచి 2025 జనవరి వరకు పదినెలలు లెక్కేస్తే రెవెన్యూ రాబడి మైనస్ లోకి వచ్చింది? 2023 ఏప్రిల్ నుంచి 2024 జనవరి వరకు వైయస్ఆర్సీపీ పాలనలో సాధించిన రెవెన్యూ రూ. 72,872 కోట్లు. కూటమి పాలనలో పది నెలల్లో రూ.72,864 కోట్లు వచ్చింది. అంటే మా కన్నా ఎనిమిది కోట్లు తక్కవగా రెవెన్యూ వచ్చింది. ఇదేనా మీ సంపద సృష్టి?

నీతి అయోగ్ ప్రకారం 2015-19 వరకు 12.9 శాతం రెవెన్యూ రాబడిలో సీఎజీఆర్ ఉంది. 2020-23 వరకు 14.1 శాతం పెరిగింది. దీనిని బట్టి ఎవరు సంపదను సృష్టిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. ఇంటిపన్నులు పెంచి రెవెన్యూ పెంచుకోవాలని చూస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు బడ్జెట్ లో చేసిన కేటాయింపులు చూస్తే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది. గత బడ్జెట్ లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ప్రకటించినా దానిని అమలు చేయలేదు. యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3వేల భృతి అన్నారు, స్కూల్ కు వెళ్లే విద్యార్థికి రూ.15వేలు, ప్రతి రైతుకు రూ.20 వేలు ఆర్థిక సాయం, అర్హులైన మహిళలకు నెలకు రూ.1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా ఏ హామీకీ సరైన కేటాయింపులు లేవు.

2025-26లో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అన్నదాతా సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేలు కేటాయిస్తున్నామని చెప్పారే తప్ప ఎంత దీనికి కేటాయిస్తున్నారో ప్రకటించలేదు. తల్లికి వందనం పైన కూడా అలాగే చెప్పారు. నిజంగా వీటిని అమలు చేసే ఉద్దేశం ఉంటే దానిపైన ఎందుకు స్పష్టత ఇవ్వలేదు? తల్లికి వందనంకు బడ్జెట్ బ్రీఫ్ లో రూ.9,407 కోట్లు చూపించారు. కానీ వాస్తవంగా లెక్కలను బట్టి దాదాపు రూ.12,450 కోట్లు అవసరం. కానీ కేటాయించింది రూ.8,278 మాత్రమే. దీని ప్రకారం కేవలం 55 లక్షల పిల్లలకే తల్లికి వందనం అందుతుందని అర్థమవుతోంది.

అంటే వారికి ఎగ్గొట్టేస్తున్నారు. అప్పు చూస్తే జనవరి నెలాఖరు నాటికి రూ.82,738 కోట్లు అని చూపించారు. కానీ బడ్జెట్ బుక్ లో మాత్రం అప్పు కేవలం రూ. 73,362 కోట్లు అని రాశారు. మూలధన వ్యయం రూ.24,072 కోట్లు అని గత బడ్జెట్ చెప్పి, ఖర్చు పెట్టింది ఎంతా అని చూస్తే రూ.10,850 కోట్లు మాత్రమే. అంటే ఈ రెండు నెలల్లో రూ.13000 కోట్లు ఖర్చు పెట్టబోతున్నారా?

తాజా బడ్జెట్ లో వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ధాన్యంకు గత ఏడాది రూ. 1740 క్వింటా రేటు ఉంటే, ఈ ఏడాది రూ.1470 నుంచి 1500 ఉంది. ఎంఎస్పీ రూ. 2300 ఉంది. ప్రొక్యూర్ మెంట్ ఎక్కడ జరుగుందో తెలియడం లేదు. వ్యవసాయదారులు దళారీలకు అమ్మకోవాల్సిన పరిస్థితి ఉంది. మిర్చి క్వింటా గత ఏడాది 21 నుంచి 23 వేలకు అమ్మితే ఈ ఏడాది రూ.8 నుంచి 11 వేలకు అమ్ముతున్నారు.

# కిషన్ రెడ్డి సైంధవ పాత్ర



- కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రో ఆగింది
- మేం మోదీ ఆస్తులనో, కిషన్ రెడ్డి ఆస్తులనో అడగడం లేదు
- దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా రాజకీయంగా నిర్వీర్యం చేసే కుట్ర
- మేం ఢిల్లీకి వెళ్లి లిక్కర్ దందా చేయడంలేదు
- సీట్ల ప్రాతిపదికన పునర్విభజన చేపట్టాలి
- ఏపీలో మీ ప్రభుత్వంలో ఉన్నా ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయడంలేదు?
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్
- గాంధీ భవన్ ప్రెస్ మీట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** మోదీ గుజరాత్ నుంచి రైళ్లల్లో నోట్ల కట్టలు పంపిస్తున్నట్లు కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారు. మేం మోదీ ఆస్తులనో, కిషన్ రెడ్డి ఆస్తులనో అడగడం లేదు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటినే కేంద్రాన్ని అడుగుతున్నాం. కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రో ఆగింది.

మూసీకి నిధులు అడిగితే అవహేళన చేస్తున్నారు. సబర్మతిని, గంగానదిని, యమునా నదిని వాళ్లు ప్రక్షాళన చేయొచ్చు కానీ మేం మూసీని ప్రక్షాళన చేయొద్దా? కిషన్ రెడ్డి వందశాతం సైంధవ పాత్ర పోషిస్తున్నాడు. రీజనల్ రింగ్ రోడ్ పై ఆనాడు మోడీ స్పష్టమైన ప్రకటన చేసింది నిజం కాదా ఎందుకు మెట్రోను కేంద్రమంత్రివర్గ ఎజెండాలో పెట్టడంలేదు?

ఎజెండాలో పెట్టొద్దని మంత్రివర్గంపై ఒత్తిడి తెస్తోంది ఎవరు? ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన ప్రాజెక్టు ఏమైనా తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలి మీరు బెదిరిస్తే భయపడటానికి ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. మేం రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులే అడుగుతున్నాం.

కిషన్ రెడ్డి ఒక్కరోజైనా మోడీ దగ్గర తెలంగాణ రాష్ట్రానికి కావలసినవి ఏమైనా అడిగారా? ఏ పార్లమెంట్ సమావేశంలో మీరు మాట్లాడారో చెప్పండి? ఖచ్చితంగా కిషన్ రెడ్డిది సైంధవ పాత్రనే. కెసిఆర్ దిగిపోయారనే బాధతో కిషన్ రెడ్డి మాపై పడుతున్నారు. తెలంగాణకు కిషన్ రెడ్డి ఎన్ని నిధులు తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలి.

బీజేపీ కూటమి అధికారంలో ఉన్న పక్క రాష్ట్రంలో ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. బీజేపీ అధికారంలో ఉన్న బీహార్ , యూపీ లాంటి రాష్ట్రంలో ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. అక్కడ ఎందుకు రద్దు చేయించడంలేదు? ఏపీలో మీ ప్రభుత్వంలో ఉన్నా ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయడంలేదు? కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి లేకనే కులగణనపై విమర్శలు చేస్తున్నారు.

తమిళనాడుకు మెట్రోకు అనుమతిస్తారు కానీ తెలంగాణకు ఎందుకివ్వరు కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రోకు అనుమతులు ఇవ్వడంలేదు. ఎప్పటిలోగా మెట్రోకు అనుమతులు తెస్తారో కిషన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి.కులగణనలో పాల్గొనాలని కెసిఆర్ ను కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు డిమాండ్ చేయడంలేదు? లోపాలు ఉన్నాయని విమర్శించేవారు ఎక్కడ లోపాలు ఉన్నాయో చెప్పండి.

బీసీలకు అన్యాయం చేయాలనుకునే కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు.. బిజెపి, బీఆరెస్ చీకటి ఒప్పందాన్ని ఎండగడతాం. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ ముందుకెళ్తాం. మేం ఢిల్లీకి వెళ్లి లిక్కర్ దందా చేయడంలేదు. రాష్ట్రానికి కావాల్సినవి అడుగుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోంది.

శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు బీజేపీ కుట్రలు చేస్తోంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాది తీవ్రంగా సంక్షోభంలో కూరుకుపోతుంది. సీట్ల ప్రాతిపదికన పునర్విభజన చేపట్టాలి. దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా రాజకీయంగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోంది. బీజేపీ కుట్రలను సాగనివ్వం. ధీటుగా ఎదుర్కొంటాం.

# పించన్ల పంపిణీ సమయం మారింది

- ఉదయం 4, 5 గంటల నుంచి ద కాకుండా 7 గంటల నుంచి ఫించన్ల పంపిణీ
- పింఛన్ల పంపిణీకి సంబంధించి కీలక నిర్ణయం

**అమరావతి:** ఏపీలో పింఛన్ల పంపిణీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే..

అయితే ఇకపై పింఛన్ల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఎన్టీఆర్ భరోసా పింఛను పథకాన్ని ప్రభుత్వం ప్రచార విధానంలోకి చేర్చింది. పింఛన్ల పంపిణీలో నాణ్యతను, పింఛనుదారుల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడానికి పింఛను పంపిణీ మొబైల్ అప్లికేషన్‌లో మార్పులు చేశారు. రాష్ట్రంలో వేకువజామున 4, 5 గంటల నుంచి పింఛన్ పంపిణీ ప్రారంభిస్తున్నారు.

### ఉదయం 7 గంటల నుంచి మాత్రమే యాప్ పనిచేసేలా మార్పులు

వాస్తవానికి ప్రభుత్వం తెల్లవారుజామునే పంపిణీ చేయాలని ఎక్కడా నిబంధనలు పెట్టలేదు..వేకువజామునే పింఛన్ పంపిణీతో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులతోపాటు లబ్ధిదారులు కూడా ఇబ్బందిపడు తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, లబ్ధిదారుల ఇబ్బందుల్ని ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఇకపై ప్రతి నెలా ఉదయం 7 గంటలకు పింఛన్ పంపిణీ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ మేరకు ఉదయం 7 గంటలకు మాత్రమే పింఛన్ పంపిణీ చేసే యాప్ పనిచేసేలా అవసరమైన మార్పులు చేశారు.

### యాప్‌లో 20 సెకన్ల ఆడియోని ప్లే

అంతేకాదు లబ్ధిదారుల ఇళ్ల దగ్గర నుంచి 300 మీటర్లలోపే పింఛన్ పంపిణీ చేయాల్సి ఉంటుంది. మరోవైపు ఆస్పత్రుల్లో



ఉన్నవారు, వృద్ధాశ్రమాలు, స్కూల్స్, కాలేజీల్లో, దివ్యాంగ విద్యార్థులకు, ఉపాధి హామీ పని ప్రదేశంలో, బంధువుల ఇళ్ల దగ్గర పింఛను పంపిణీ చేసినా నమోదుకు అవకాశం కల్పించారు.

ప్రభుత్వ తరపున పింఛన్ తీసుకునే లబ్ధిదారుల కోసం మెసేజ్‌ను తెలిపేందుకు యాప్‌లో 20 సెకన్ల ఆడియోని ప్లే చేయనున్నారు. ఆ యాప్‌లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేసిన తర్వాత ఆ ఆడియో ఆటోమెటిక్‌గా ప్లేకానుంది.

# బద్రీనాథ్‌లో విరిగిపడ్డ మంచు చరియలు

- 47 మంది కార్మికుల ఆచూకీ గల్లంతు
- 10 మంది సురక్షితంగా బయటికి



ఉత్తరాఖండ్‌లో ఉదయం పెను ప్రమాదం చోటు చేసుకుంది.. కొన్ని రోజులుగా ఇక్కడ భారీగా మంచు కురుస్తుండడంతో చరియలు విరిగి పడ్డాయి, చమోలీ జిల్లాలో మంచు కొండ కుప్ప కూలింది. ఈ ఘటనలో 57 మంది కార్మికులు ఆ మంచు కొండ కింద చిక్కుకు పోయారు. అందులో 10 మంది కార్మికులను సురక్షితంగా బయటికి తీసుకు వచ్చారు. మరో 47 మంది కార్మికుల ఆచూకీ గల్లంతైంది.

రంగం లోకి దిగిన రెస్క్యూ సిబ్బంది.. ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. చమోలీ జిల్లా లోని చమోలీ-బద్రీనాథ్ జాతీయ రహదారిపై మన గ్రామం వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు నిర్మాణ కార్మికులు తమ పనిలో నిమగ్నం కాగా.. ఒక్కసారిగా మంచు కొండ విరిగి పడింది. దీంతో, మంచు శిథిలాల కింద.. కార్మికులు అంతా చిక్కుకు పోయారు.

ప్రమాద సమాచారం తెలియగానే స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్-ఎస్‌డీ ఆర్ఎఫ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్-ఎన్‌డీ ఆర్ఎఫ్, చమోలీ జిల్లా అధికార యంత్రాంగం, ఇండో- టిబెటన్ బోర్డర్ ఫోర్స్-ఐటీబీపీ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్-బీఆర్ఓ బృందాలు హుటాహుటిన రంగం లోకి దిగి రిస్క్యూ టీం.. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి.

# మామునూరు ఎయిర్‌పోర్టు కిషన్‌రెడ్డి ఘనతే

- మోడీకి తెలంగాణ ప్రజల కృతజ్ఞతలు
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



**హైదరాబాద్:** మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రధానంగా ఉత్తర తెలంగాణ, తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

కేంద్ర ప్రభుత్వం గతంలో వరంగల్ జిల్లాకు రైల్వే కోచ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చేలా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం, వరంగల్ పట్టణానికి హెరిటేజ్ సిటీ, స్మార్ట్ సిటీ, అమృత్ సిటీ అదే విధంగా నేడు ఎయిర్పోర్ట్‌కు అనుమతి ఇవ్వడం తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఇవి కొన్ని.

ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గతంలో పరిపాలించిన బిఆర్ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపడం ఆపి కేంద్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాం.

# పింక్ బుక్‌లో అందరి చిట్టా రాసుకుంటాం



- సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్ మైంటైన్ చేస్తాం
- బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎవరినీ వదిలిపెట్టం
- %హాదీజ% సహాయక చర్యలను వదిలేసి కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు మంత్రులు వెళ్లడం సిగ్గుచేటు
- కార్మికుల ప్రాణాలంటే కాంగ్రెస్‌కు లెక్క లేదా?
- బీసీ రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- కుల సర్వే నివేదికను బహిర్గతం చేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నాగర్ కర్నూల్:** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధించే వారు ఎంత పెద్ద నాయకులైనా, అధికారులైనా వదిలిపెట్టేలేదే లేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. "సీఎం సొంత జిల్లా నుంచి చెబు తున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం. పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం. మాకూ టైమ్ వస్తుంది... అప్పుడు అందరి సంగతి చెప్తాం" అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

తెలంగాణ జాగృతి అధ్వర్యంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత సింగోటంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారని, చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదని, కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు.

"మా మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై మంత్రి జూపల్లి దాడి చేయించారు. ఇదేమి రాజ్యం? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయ పడుతున్నారు? బీఆర్ఎస్ పార్టీని చూస్తేనే కాంగ్రెస్ నాయకులకు భయం పుడుతోంది" అని వ్యాఖ్యానించారు. కొల్లాపూర్ నియోజక వర్గానికి జూపల్లి కృష్ణారావు టూరిస్ట్ మంత్రిగా వ్యవహరిస్తున్నారని, ఎప్పుడో ఒకసారి మాత్రమే ఆయన నియోజకవర్గానికి వస్తున్నారని విమర్శించారు. సన్న వడ్లకు బోనస్ అని



చెప్పి రాష్ట్ర ప్రభుత్వం బోగస్ చేసిందని, రైతు భరోసా, రుణమాఫీ గ్రామాల్లో సగం మందికి కూడా రాలేదని ఎండగట్టారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ దని, పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ హాయంలో 60 శాతానికి పైగా పూర్తయ్యాయని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నార్లాపూర్ వద్ద పంప్ హౌజ్ ను కూడా ప్రారంభించిందని, ఇప్పుడున్న ప్రభుత్వం నిజంగా నీళ్లు ఇవ్వాలనుకుంటే 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి వ్యవస్థ సిద్ధంగా ఉందని తెలిపారు. గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎండగట్టారు.

కొడంగల్ - నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల పాలమూరు రంగారెడ్డి కంపోనెంట్స్ తీసివేయడం వల్ల 4.5 లక్షల ఎకరాలకు నష్టం జరుగుతుందని, ఈ ప్రాజెక్టుకు బీమా నుంచి కాకుండా జూరాల నుంచి నీటిని తీసుకుంటే మంచిదని ఇంజనీర్లు చెబుతున్నారని, ప్రభుత్వం ఈ సూచనను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.

కేసీఆర్ ఉన్నప్పుడు సక్రమంగా, సకాలంలో రైతులకు యూరియా లభించేదని, కానీ ఇప్పుడు ఎందుకు రైతులకు యూరియా అందుబాటులో లేదు ? అని ప్రశ్నించారు. కేంద్రంతో కొట్లాడి కేసీఆర్ రాష్ట్రానికి ఎంత మేర యూరియా అవసరం అవుతుందో ముందె తెప్పించేవారని, ఇప్పుడు ప్రభుత్వం ఏదీ పట్టనట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

కేసీఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ ను 11.5 కిమీ తవినప్పుడు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని, కేవలం ప్రభుత్వ నిర్లక్షం కారణంగా ప్రమాదం జరిగినట్లు కార్మికులు చెబుతున్నదాన్ని బట్టి అర్థమవుతోందన్నారు. మట్టి, రాళ్లు పడుతున్నాయని కార్మికులు చెబుతున్నా ఏం కాదని చెప్పి పని చేయించారని అన్నారు. 8 మంది ప్రాణాలు ఎస్ఎల్బీసీ సొరంగంలో కొట్టుమిట్టాడుతుంటే ఢిల్లీ నుంచి కాంగ్రెస్ దూత వచ్చారని మంత్రులు సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఒక్క మంత్రి కూడా సంఘటనా స్థలం వద్ద లేరంటే ప్రాణాలంటే కాంగ్రెస్ నాయకులకు లెక్కలేనితనమో అర్థమవుతోందని చెప్పారు.

తక్షణమే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు 2500, ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని చేశారు. హాస్టళ్లలో కనీసం సరైన భోజనం పెట్టడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన బిడ్డలు చనిపోవడం మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ ఫీజు రియింబర్స్ జరగక చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని, అంబేద్కర్ ఓవర్ సిస్ స్కాలర్ షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరని ఆందోళన వ్యక్తం చేశారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం.... ప్రజలను నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దవాళ్ల వైపే చూస్తుంది... ప్రజల వైపు కాదని స్పష్టం చేశారు.

అలాగే, నాగర్ కర్నూల్ లో జరిగిన బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే పూర్తి నివేదికను బయటపెట్టాలని, గ్రామాల వారీగా కులాల వారీగా జనాభాను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచీ తాను వాదిస్తున్నానని,దాంతో మూడు బిల్లులను పెట్టాలని ప్రతిపాదించామని, మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదని వివరించారు.

కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుడు తడఖగా ఉందని ఎండగట్టారు. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలిందని, ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలిందని, ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చూపిస్తున్నదని విమర్శించారు.

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరమని, చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోందని తెలిపారు. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవస రమని, దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలని ఆకాంక్షించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 01, మార్చి 2025 ‖





# త్వరలో హెల్త్ టూరిజం పాలసీ

- డాక్టర్‌గా నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హుడు
- ఫ్యామిలీ డాక్టర్ విధానం మళ్లీ రావాలి
- రాబోయే రోజుల్లో డేటానే పెద్ద ఎస్సెట్
- పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత నాగేశ్వర రెడ్డి సన్మాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** తెలుగు జాతి నుంచి ఒక డాక్టర్ గా నాగేశ్వర్ రెడ్డి గారికి అరుదైన అవకాశం దక్కింది. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులను దక్కించుకున్నారు.ఆయన భారతరత్నకు కూడా అర్హుడు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో హెల్త్ టూరిజం పాలసీని తీసుకురాబోతోంది..

రాష్ట్ర ప్రజలకే కాదు. ఇతర దేశాలకు తెలంగాణలో సేవలందించేలా రాష్ట్రాన్ని హెల్త్ హబ్‌గా మార్చాలన్నదే మా ప్రయత్నం. దేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్యశ్రీద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు వైఎస్ శ్రీకారం చుట్టారు. మా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందిస్తోంది. గతంలో ఫ్యామిలీ డాక్టర్స్ ఉండేవారు. కానీ ఈ రోజుల్లో ఆ సంబంధాలు కనుమరుగయ్యాయి. ఒక కుటుంబ సభ్యుడిలా మనలో ధైర్యాన్ని నింపి చికిత్స అందించే ఫ్యామిలీ డాక్టర్ విధానం మళ్లీ రావాలి.

రాష్ట్ర ప్రజలకు హెల్త్ ప్రొఫైల్‌తో కూడిన కార్డులను అందిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆస్తులు ఎస్సెట్ కాదు. రాబోయే రోజుల్లో డేటానే పెద్ద ఎస్సెట్. వెయ్యి ఎకరాల్లో ఎయిర్ పోర్టుకు దగ్గరలో హెల్త్ క్యాంపస్ ను క్రియేట్ చేసే ఆలోచన చేస్తున్నాం. రాష్ట్రాన్ని హెల్త్ హబ్ గా మార్చేందుకు నాగేశ్వర్ రెడ్డి లాంటి వారి సహకారం అవసరం. ఆయనకు అండగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

# 'నటరాజ'న్ ముందా.. నేతల నాట్యాలు?

- కాంగ్రెస్ నేతలకు క్లాసు పీకిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్
- ఫ్లెక్సీలు పెడితే లీడర్లు కాలేరంటూ హెచ్చరిక
- నేతల చుట్టూ తిరగవద్దంటూ హెచ్చరిక
- జనంలో ఉండకపోతే నష్టతారని స్పష్టీకరణ

(సుబ్బు)



సహజంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పార్టీ ఇన్చార్జి అంటే సీఎం కంటే ఎక్కువ. ఒక్క ముక్కలో చెప్పాలంటే సోనియా, రాహుల్ తర్వాత ఇన్చార్జిలే వారికి ప్రధానం. సీఎంలయినా ఇన్చార్జిల ప్రాపకం కోసం ప్రయత్నించాల్సిందే. అందుకే ఇన్చార్జి వస్తే నేతలు చేసే హడావిడి, హంగామా అంతా ఇంతా కాదు.

వారిని మంచి చేసుకునేందుకు తమకు తెలిసిన టక్కుటమార గోకర్ణ గజకర్ణ విద్యలన్నీ ప్రదర్శిస్తారు. ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డుకు ఇరువైపున ఆకాశంతో పోటీపడేంత ఎత్తులో ఫ్లెక్సీలు కడతారు. పత్రికల్లో యాడ్స్ ఇస్తారు. వారి కులాలను కనిపెట్టి ఆ రూట్‌లో వెళ్లే నేతలు మరికొందరు. వారు దిగే గెస్ట్‌హౌసుకు వెళ్లి తమ ప్రత్యర్థుల మీద వచ్చీరాగానే ఫిర్యాదుల చిట్టా ఇచ్చే బాపతు మరికొందరు.

అంత ప్రాధాన్యం ఉన్న కాంగ్రెస్ పార్టీకి.. తెలంగాణ ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు స్వీకరించారు. ఆమె హైదరాబాద్‌కు విమానంలో వస్తారని చాలామంది ఆశించారు. కానీ ఆమె.. ఎవరూ ఊహించని విధంగా రైలులో దిగారు. గాంధీభవన్‌కు రాగానే అక్కడ తనను స్వాగతిస్తూ వెలసిన భారీ ఫ్లెక్సీలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని తొలగించాలని ఆదేశించారు. బోకేల లాంటి హడావిడి చేయవద్దన్నారు.

కార్యకర్తలు లేకుంటే పార్టీ లేదు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలి. పదవులు పొందిన వారు ప్రజల కోసం పని చేయాలి. ఫ్లెక్సీలు, ఫొటోలు పెడితే ఎన్నికల్లో గెలవరు.నాయకులు ప్రజల్లో ఉంటేనే గెలుస్తారు.. కార్యకర్తలు ఫోన్ చేసినా మాట్లాడతా. నా కోసం రైల్వే స్టేషన్లకు నేతలు రావొద్దు. నా బ్యాగ్‌లు ఎవరూ మోయద్దు. బలం లేకపోతే నేనే సహాయం అడుగుతా. ఆత్మగౌరవాన్ని తక్కువ చేసుకోవద్దు..అంటూ ఓవర్‌యాక్షన్ చేసే లీడర్లకు మీనాక్షి నటరాజన్ సున్నితంగా క్లాసు పీకడంతో నేతలు ఆమె తీరు చూసి ఖంగుతినాల్సి వచ్చింది.

# బీసీల బడ్జెట్

- మంత్రి ఎస్.సవిత హర్షం
- ఎన్నికల హామీలను నెరవేర్చేలా బడ్జెట్ రూపకల్పన
- బీసీల చరిత్రలో ఎరుగని కేటాయింపులు
- రూ.47,456 కోట్లు కేటాయింపు
- 5 ఏళ్లలో బీసీలకు జగన్ వెచ్చించింది రూ.1,36,379 కోట్లే
- 2 ఏళ్లలో రూ.86,464.17 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు
- వెయ్యి కోట్లతో ఆదరణ పథకం పునరుద్ధరణ
- కాపులకు రూ.4,890 కోట్లు... ఈడబ్ల్యూఎస్‌కు రూ.10,619 కోట్లు
- నేతన్నలకు, నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్
- సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు
- మంత్రి సవిత



**అమరావతి:** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచే బడ్జెట్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రూ.వెయ్యి కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బీసీలకు అత్యధిక కేటాయింపులు చేసిన బడ్జెట్ ఇదేనంటూ సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావుల కేశవ్‌కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రూ. 3,22,359 కోట్లు భారీ బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల ప్రవేశపెట్టారన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాల కోసం భారీ ఎత్తున నిధులు కేటాయించారన్నారు. పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, తల్లికి వందనం పథకం అమలుకు 9,407 కోట్లు కేటాయించారన్నారు.

వ్యవసాయానికి 48,340 కోట్లు కేటాయిస్తూ, రైతులతో పాటు బీసీలకూ బడ్జెట్ లో పెద్దపీట వేశారు. ముఖ్యంగా బీసీలకు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కేటాయింపులు చేశారన్నారు. ఉమ్మడి ఏపీలోనూ ఇంత పెద్ద మొత్తంలో బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్నారు. గతేడాది రూ.39,007 కోట్లు కేటాయిస్తే, ఈ ఏడాది రూ.47,456 కోట్లు కేటాయించారని, గతేడాది కంటే 8,450 కోట్లు అదనమని తెలిపారు.

## రెండేళ్లలో రూ.86,464 కోట్లు

ప్రస్తుత బడ్జెట్ లో రూ.47,456 కోట్లు, గతేడాది రూ.39,007 కోట్లు...ఇలా రెండేళ్లలో రూ. 86,464.17 కోట్లు కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. జగన్ 5 ఏళ్లలో బీసీలకు రూ.1,36,379 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే 86,464.17 కోట్లు బీసీల అభ్యున్నతికి వెచ్చిస్తోందన్నారు. బీసీల పట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి తెలిపారు. బీసీలకు కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు దారిమళ్లించిన ఘనుడు జగన్ అని మంత్రి సవిత విమర్శించారు.

## వెయ్యి కోట్లతో ఆదరణ పునరుద్ధరణ

కనుమరుగవుతున్న కులవృత్తులకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ఆదరణ పథకాన్ని నిలిపేసి బీసీల కడుకొట్టారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు రాకతో మరోసారి ఆదరణ పథకం పునరుద్ధరిస్తున్నామని, కుల వృత్తులకు మంచి రోజులు వచ్చాయని మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు.

## రూ.4,890 కోట్లతో కాపులకు అందలం

బీసీలతో పాటు ఆర్థికంగా ఉన్న వెనుకబడిన కులాలకు కూడా సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. దీనిలో భాగంగా ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ.10,619 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారన్నారు. ఇందులో కాపులకు రూ.4.890 కోట్లు కేటాయించి, ఆ సామాజిక వర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు సీఎం చంద్రబాబునాయుడు మరోసారి రుజువు చేసుకున్నారన్నారు. ఈబీసీ కార్పొరేషన్ కు రూ.916.77 కోట్లు, బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.345.45 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ కు రూ.545.05 కోట్లు, క్షత్రియ కార్పొరేషన్ కు రూ.260.18కోట్లు, కమ్మ కార్పొరేషన్ కు రూ.1,711.42 కోట్లు, రెడ్డి కార్పొరేషన్ కు రూ.1,946.56 కోట్లు కేటాయించినట్లు మంత్రి సవిత వెల్లడించారు.

## నేతన్నకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులకు, నాయీ బ్రాహ్మణులకు, మత్స్యకారులకు ఉచిత విద్యుత్ అందివ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. సెలూన్ షాపులు నిర్వహించే నాయీబ్రాహ్మణులకు కూడా 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.450 కోట్లు వెచ్చిస్తోందని మంత్రి తెలిపారు.

## చేనేతకు రూ.138.08 కోట్లు

రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తూనే, ప్రస్తుత బడ్జెట్ లో చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.138.08 కోట్లు కేటాయించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల కింద 3,377 కోట్లు కేటాయించినట్లు ఆ ప్రకటనలో మంత్రి సవిత వెల్లడించారు.

# అందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా

- రాష్ట్ర పునర్నిర్మాణానికి బాటలు వేసిన బడ్జెట్
- పతనమైన ఆర్థిక వ్యవస్థకు ప్రాణం పోసే దిశగా బడ్జెట్
- ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అభినందనలు
- వైద్య ఆరోగ్య, వైద్య విద్యకు రూ.19,265 కోట్లు
- డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి రూ.4,000 కోట్లు
- మొత్తం బడ్జెట్‌లో వైద్య ఆరోగ్యానికి దాదాపు 6 శాతం కేటాయింపులు
- 023-24తో పోలిస్తే ఏకంగా రూ.1420 కోట్లు (29శాతం) అదనం
- 2025-26 బడ్జెట్‌పై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**అమరావతి:** రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం నాడు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణానికి ముందడుగు వేయటం వంటిదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద బడ్జెట్ పై మంత్రి స్పందించారు.

కూటమి ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి రాష్ట్ర బడ్జెట్ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి వంటి వాటిని సమతుల్యం చేసేందుకు జరిగిన ప్రయత్నమన్నారు. 2019-24లో గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టి అభివృద్ధి దిశగా, పరుగులు పెట్టించే దిశగా బడ్జెట్ ప్రతిపాదనలు వున్నాయన్నారు.

ఆరోగ్య రంగానికి పెద్దపీట వేశారనీ , ఈబడ్జెట్లో ఆరోగ్య రంగానికి రూ.19,264 కోట్లు కేటాయించినందుకు ఎన్డీయే ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నానీ మంత్రి తెలిపారు. ఇది మొత్తం బడ్జెట్ కేటాయింపులో దాదాపు 6% మేర ఉందన్నారు. ఇది 2024-25 కంటే దాదాపు 4% ఎక్కువ అని అన్నారు. 2025-26 సంవత్సరానికి ఆరోగ్య రంగానికి కేటాయింపు, 2023-24 కంటే 29% ఎక్కువగా వుందని మంత్రి పేర్కొన్నారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని అందరికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమాను ప్రవేశపెడతామని ఆర్థిక మంత్రి ప్రకటించడం హర్షణీయమన్నారు.అదేవిధంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్‌కు రూ.2,299 కోట్లు, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కోసం రూ.1,158 కోట్లు కేటాయించారని మంత్రి వివరించారు.

2019-24లో మొత్తం ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వ బడ్జెట్, 'ఆరోగ్యకరమైన, సంపన్నమైన, సంతోషకరమైన' ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. వివిధ రంగాలకు వనరులను జాగ్రత్తగా కేటాయించడం ద్వారా అందుబాటులో ఉన్న వనరుల నుండి గరిష్ట ప్రయోజనం పొందేందుకు నిజాయితీగా చేసిన ప్రయత్నమే ఈ బడ్జెట్ ప్రతిపాదనలని ఆయన అన్నారు. ఈ ప్రక్రియలో, ఆర్థిక, ఆదాయ లోటును అదుపులో ఉంచడానికి ఆర్థిక క్రమశిక్షణ సూత్రాలకు కట్టుబడి ఉండటానికి ఆర్థిక మంత్రి చేసిన ప్రయత్నాలను బడ్జెట్ ప్రతిబింబించిందన్నారు.

ఇది 2047 నాటికి 'స్వర్ణాంధ్రప్రదేశ్' సాకారానికి మార్గాన్ని చూపుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చిన రాష్ట్ర ప్రజల ఆశలు మరియు ఆకాంక్షల సాకారంలో కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందనే విశ్వాసాన్ని బడ్జెట్ కలిగిస్తోందన్నారు. వివిధ రంగాలకు అవసరమైన నిధుల కేటాయింపు ద్వారా బడ్జెట్ సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేసే విషయంలో కూటమి ప్రభుత్వ నిబద్ధతను తెలియచేస్తోందని మంత్రి తెలిపారు.

వివిధ వర్గాల ప్రజల సంక్షేమం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పుణ్యాభివృద్ధి, మూలధన వ్యయం కోసం పెరిగిన కేటాయింపుల ద్వారా మౌలిక సదుపాయాల ప్రమోషన్ వంటి ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపులలో ఈ లక్ష్యం ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. 2025-26 బడ్జెట్‌లో మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు.

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి ఒక మంచి ఉద్దేశ్యంతో బాధ్యతాయుతమైన 2025-26 బడ్జెట్‌ను రూపొందించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతను తాను అభినందిస్తున్నానని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

# మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కి కేంద్రం గ్రీన్ సిగ్నల్

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్:** వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని మంజూరీ చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌కు లేఖ ద్వారా తెలియజేసినట్లు మంత్రి తెలిపారు.

మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి పలుదఫలుగా చర్చలు జరిపి ప్రాజెక్టు పట్టాలెక్కించడంలో చొరవ చూపడంతోనే ఇవ్వాల అన్ని అనుమతులు మంజూరీ అయ్యాయని మంత్రి తెలిపారు.

గత పదేండ్లుగా పెండింగ్ లో ఉన్న NOC అడ్డంకిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి NOC ఇచ్చేలా చేశారు. దీంతో HAIL తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ NOC ఇచ్చారు. ఇప్పుడు ఈ NOCని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించిందని మంత్రి తెలిపారు.

ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలిపినట్లు మంత్రి వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి సహకారంతో.. ఎయిర్ పోర్టు నిర్మాణం మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# మీనాక్షిజీ.. మీరు ప్రవేశించింది నియంత రాజ్యంలో!

- రేవంత్ పాలనను మీరే గాడిలో పెట్టాలి
- అవినీతికి కేంద్రంగా మారిన పరిపాలన
- కొందరి చేతుల్లోకి ప్రభుత్వ నిధులు కాంట్రాక్టులు
- నాయకత్వంపై అపహాస్యం
- తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్:** నిరాడంబరంగా, ప్రచార ఆర్భాటానికి దూరంగా తెలంగాణలో ప్రవేశించిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌పై తెలంగాణలో క్షీణిస్తున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడే గురుతర బాధ్యత ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. రేవంత్ పాలనలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆమె రాకను స్వాగతిస్తున్నామన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యవిలువతో పాటు, కాంగ్రెస్‌పార్టీ కూడా క్షీణించిపోతుందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనను గాడిలో పెట్టి, తెలంగాణను కాపాడే బాధ్యతను మీనాక్షి తీసుకోవాలని దాసోజు కోరారు. ఆ ఆమేరకు ఆమెకు ఒక బహిరంగ లేఖ రాశారు.

దాసోజు లేఖ పూర్తి పాఠం ఇదీ..

మీ ప్రచార రహిత, నిరాడంబరమైన హైదరాబాద్ రాక సాధారణ ప్రజా నాయకత్వానికి ఓ మంచి ఉదాహరణగా నిలుస్తోంది. సినీ శైలిలో హడావిడి, భారీ ఫ్లెక్స్ బానర్లు, దురదృష్టకరమైన వ్యయప్రయాసల నుంచి పూర్తిగా భిన్నంగా, మీరు చూపిస్తున్న వినయపూర్వక నాయకత్వాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాం. అయితే, మీరు ప్రవేశిస్తున్న తెలంగాణ ఇప్పుడు ప్రజాస్వామ్యానికి దూరమవుతూ, పోలీసు రాజ్యం, తీవ్రమైన అవినీతికి నిలయంగా మారింది. శ్రీ రేవంత్ రెడ్డి అధికారం దుర్వినియోగం చేస్తూ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారు.

ప్రజాస్వామ్య పరిపాలన - విఫలమైన హామీలు & విలువల పతనం

ప్రజల ఆశలు, అభివృద్ధి, సామాజిక సంక్షేమం వంటి ముఖ్యమైన అంశాలను విస్మరించి, ఈ ప్రభుత్వం తెలంగాణను నియంతృత్వం పెంచే ప్రదేశంగా మార్చేసింది. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనలో, ప్రజాస్వామ్య వ్యవస్థలు నిర్వీర్యంగా మారిపోయాయి. ప్రభుత్వం ప్రజల సేవ కోసం కాకుండా, రాజకీయ దౌర్జన్యం, వ్యక్తిగత లాభసాటాలకు సాధనంగా మారింది.

మీ ముందున్న బాధ్యత అమితమైనది. ఈ పాలనలో కుంభకోణాలు, అహంకారం, నియంతృత్వ ధోరణులు పాగా వేసిన నేపథ్యంలో, మీరు దీనిని గాడిలో పెట్టాలి. రేవంత్ రెడ్డి తన నియంతృత్వ ధోరణులతో ప్రభుత్వ పరిపాలనను మాత్రమే కాకుండా, పార్టీని కూడా పతనంలోకి నెట్టేశారు. పార్టీని నిర్మించిన లక్షలాది కార్యకర్తల త్యాగాలను అవమానించారు.

ప్రభుత్వ వ్యవస్థలు న్యాయాన్ని, ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించాయి, అవినీతి, కక్ష సాధింపు, పరిపాలనా అస్తవ్యస్తతతో నిండిపోయాయి. ప్రభుత్వం న్యాయవ్యవస్థ ఆదేశాలను పట్టించుకోవడం లేదు.

పోలీసు శాఖ, శాంతి భద్రతల పరిరక్షణకు కాకుండా, ప్రతిపక్ష నేతలు, సామాజిక ఉద్యమకారులు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వ్యక్తులపై ఒత్తిడి తెచ్చేందుకు ఉపయోగిస్తున్నారు. తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు, బెదిరింపు రాజకీయాలు తెలంగాణలో సాధారణం అయిపోయాయి. ప్రజాస్వామ్య పాలన భయానక నియంతృత్వానికి మార్పడింది.

ప్రభుత్వ నిధులు కాంట్రాక్టుల పేరుతో కొందరి చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. తెలంగాణ ప్రజలకు రావాల్సిన వనరులు కొందరు అధికార-వ్యాపార వర్గాలకు మాత్రమే లభిస్తున్నాయి. అవసరమైన సేవలు, సంక్షేమ పథకాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి.

ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రాజకీయంగా వత్తిడి పాలనకు లొంగిపోతూ, రాజకీయ కుట్రలకు పావులుగా మారారు. పరిపాలనా చిత్తశుద్ధి పూర్తిగా లేకుండా, యధేచ్ఛగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. తెలంగాణ, ఒకప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం, ఇప్పుడు ఆర్థికంగా క్షీణిస్తున్నది.

నిజమైన నాయకత్వానికి దూరదృష్టి, బాధ్యత, ప్రజల పట్ల నిబద్ధత



అవసరం. కానీ రేవంత్ రెడ్డి పాలనలో, పాలన అనేది నాటకాలుగా మారిపోయింది, మరియు రాజకీయ వ్యవస్థ అసభ్యమైన ఆరోపణలతో నిండిపోయింది. రైతుల సంక్షోభం, నిరుద్యోగ సమస్యలు, ఆర్థిక క్షీణత, సంక్షేమ పథకాల నిర్వీర్యత వంటి అత్యవసర సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికా దృక్పథం లేదు. బదులుగా, మోసపూరిత హామీలతో ప్రజాస్వామ్యాన్ని హాస్యాస్పదం చేస్తోంది.

తెలంగాణ ప్రజలు అవినీతికి, నియంతృత్వానికి ఓటు వేయలేదు, కానీ ఇప్పుడు రాజకీయ కుట్రలకు బలైనట్లు భావిస్తున్నారు. వారి ఆశలు బూడిదపట్టిపోయాయి, వారి ఆకాంక్షలు మోసపోయాయి.

## శ్రీ రేవంత్ రెడ్డి పరిపాలనలో ఘోర వైఫల్యం

తెలంగాణ రాష్ట్రం శ్రీ కేసీఆర్ నాయకత్వంలో దేశానికి ఆదర్శంగా నిలిచింది. కానీ రేవంత్ రెడ్డి పాలనలో, ఇది తీవ్రంగా క్షీణించిపోయింది. అధికార దుర్వినియోగం, నియంతృత్వ ధోరణులు, ప్రజా పరిపాలన పట్ల నిర్లక్ష్యం తెలంగాణను తీవ్ర సంక్షోభంలోకి నడిపించాయి. బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ గొప్ప నాయకుడైనా, యుద్ధ సమయంలో దేశాన్ని పరిపాలించడంలో ఘోరంగా విఫలమయ్యాడు. అలాగే, రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టినా, ప్రభుత్వాన్ని నడపడంలో పూర్తిగా విఫలమయ్యాడు.

## తెలంగాణను కాపాడే మార్గం

ఈ సంక్షోభ సమయంలో, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌గా, తెలంగాణను ప్రజాస్వామ్య విలువలతో తిరిగి నిలబెట్టే బాధ్యత మీపై ఉంది. పార్టీలో తీవ్ర అసంతృప్తిని పరిష్కరించడానికి, నాయకత్వాన్ని నైతిక మార్గంలో నిలపడానికి, ప్రజలకు నిజమైన పాలనను అందించడానికి మీ సాహసోపేతమైన నాయకత్వం అవసరం.

తెలంగాణను ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిపాలన, గాంధేయ సిద్ధాంతాలతో మళ్లీ పునరుద్ధరించగల మార్పును మీరు తీసుకురాగలరని మేము ఆశిస్తున్నాము.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, మార్చి 2025



## పోసానికి 14 రోజుల రిమాండ్

- పోసానిపై బీఎన్ఎస్ సెక్షన్ 111ను మేజిస్ట్రేట్ పరిగణలోకి తీసుకోలేదు
- పొన్నవోలు సుధాకర్ రెడ్డి



**రైల్వేకోడూరు:** పోసాని కృష్ణమురళికి రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీనిపై ఆయన తరపు న్యాయవాది, వైసీపీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, పోసానిపై పెట్టిన బీఎన్ఎస్ సెక్షన్ 111ను మేజిస్ట్రేట్ పరిగణలోకి తీసుకోలేదని చెప్పారు. ఈ విషయంలో తాము సగం సక్సెస్ అయినట్టేనని అన్నారు. పోసాని వ్యాఖ్యలు వర్గాల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టేలా ఉన్నాయంటూ, పోలీసులు పెట్టిన రెండు సెక్షన్లపై మేజిస్ట్రేట్ ఏకీభవించారు చెప్పారు. అందుకే రిమాండ్ విధించారని, రైల్వేకోడూరు కోర్టు తీర్పుపై హైకోర్టుకు వెళతామని తెలిపారు.



## స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీకి చర్యలు

- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

**అమరావతి:** టీటీడీ లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు అవకాశం కల్పిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. టీటీడీ ఉద్యోగులు జాతీయ, అంతర్జాతీయ గేమ్స్, స్పోర్ట్స్‌లలో విజేతలుగా నిలిచే స్థాయికి తయారు కావాలని కోరారు. టీటీడీ ఉద్యోగులకు పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి తగ్గించడం కోసం ప్రతి ఏడాది ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. దీంతో వాళ్ళు శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

## పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసే బడ్జెట్

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య హర్షం



**అమరావతి:** ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉంది. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా.. పేద వర్గాలకు మేలు చేయడంతో పాటు అభివృద్ధి, సంక్షేమానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ లో అగ్ర తాంబూలం వేశారు. గత అరాచక ప్రభుత్వం వలన రాష్ట్రం అంధకారంలో పడి అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రవేశ పెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేయిస్తుంది.

పేదలను పేదరికం నుండి బయట పడేస్తుంది. బలహీన వర్గాలకు బలమై వారు ఆర్థికంగా నిల దొక్కుకునేలా ఉతమిస్తుంది. కూటమి ప్రభుత్వం రైతే ముందు అనే నినాదంతో నడుస్తుంది. బడ్జెట్లో కేటాయింపుల ద్వారా దీన్ని ఆచరణలో చూపించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలకు నిధులు కేటాయించి మహిళలు, రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రజలకు తెలియచేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి వారి సంక్షేమానికి వెన్నుదన్నుగా నిలిచారు. ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్ల కేటాయింపుతో పాటు ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు కేటాయించడం.. వారి సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ. 50 వేలు ఆదివాసీలకు రూ. లక్ష చొప్పున అదనంగా ఇవ్వడం.. చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి పేదలపై ఉన్న అపారమైన ప్రేమకు ఇదే నిదర్శనం.

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్య, వైద్యం, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసి వారి అభివృద్ధికి పాటుబడుతూ.. బలహీన వర్గాలకు కొండంత బలమై వారికి సమాజంలో సరైన గుర్తింపును ఇచ్చేందుకు చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయం అని వర్ల రామయ్య కొనియాడారు.

## రాజమహేంద్రవరం రీజనల్ సైన్స్ సెంటర్‌కి 'స్వామి జ్ఞానానంద' పేరు ప్రతిపాదన

- కేంద్ర సాంస్కృతిక శాఖకు లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ



**రాజమహేంద్రవరం:** కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం విభాగం, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు ఉమ్మడిగా రాజమహేంద్రవరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న రీజనల్ సైన్స్ సెంటర్ కు 'స్వామి జ్ఞానానంద' పేరును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిపాదించారు.

ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వ అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జి.అనంతరాము లేఖ రాశారు. రాజమహేంద్రవరంలో రూ.15.20 కోట్లతో ఈ సెంటరును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించాయి. క్యాపిటల్ ఫండ్ రూ.11.7 కోట్లలో 50 : 50 రేషియోలో, కార్పస్ ఫండ్ రూ.3.5 కోట్లలో 80 : 20 శాతం రేషియోలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను అందించి సైన్స్ సెంటరు నిర్మాణాన్ని పూర్తి చేశాయి.

2023-24 సంవత్సరాలలోనే నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ సెంటరును వివిధ కారణాల రీత్యా ఇప్పటివరకు ప్రారంభించలేదు. ఈ సెంటరుకు "స్వామి జ్ఞానానంద రీజనల్ సైన్స్ సెంటరు"గా రాష్ట్ర ప్రభుత్వం పేరును ప్రతిపాదించింది.

స్వామి జ్ఞానానంద న్యూక్లియర్ సైన్స్ బోధనలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆంధ్రా యూనివర్శిటీలోని న్యూక్లియర్ సైన్సు విభాగానికి ప్రత్యేకతను తీసుకురావడంలో ఆయన విశేష ప్రతిభ దాగుంది. 1956 నుంచి 1965 వరకు యూనివర్శిటీలో న్యూక్లియర్ సైన్స్ బోధనలో తన ముద్ర వేశారు. ఎందరో విద్యార్థులకు జ్ఞానం పంచి గొప్ప శాస్త్రవేత్తలుగా, నిపుణులుగా తయారు చేయడంలో ఆయన తన పేరును సుస్థిరం చేసుకున్నారు.

అప్పటి న్యూక్లియర్ సైన్స్ విద్యార్థులు నేటికీ స్వామి జ్ఞానానంద బోధన పద్ధతులను, ఆయన సైన్స్ ను విశదీకరించే స్థాయిని గుర్తుకు తెచ్చుకుంటారు. ఇంతటి గొప్ప మహనీయుడి పేరును రాజమహేంద్రవరం రీజనల్ సైన్స్ సెంటరుకు స్వామి జ్ఞానానంద పేరు నిర్ణయిస్తే సముచితంగా ఉంటుందని, ఆయన సేవలను నేటి తరానికి గుర్తుకు తీసుకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం పేరును ప్రతిపాదించింది. దీనిపై కేంద్ర సాంస్కృతిక శాఖ నుంచి ఆమోదం రాగానే సెంటరుకు పేరును ఖరారు చేస్తారు.

### సవరణ

శుక్రవారం సంచిక 5వ పేజీలో పోసాని అరెస్టును ఖండించిన జగన్ వార్తకు సంబంధించి వచ్చిన ఫోటోలో, సాంకేతిక లోపం కారణంగా పోసాని కృష్ణమురళి భార్యకు బదులు వంశీ భార్య ఫోటో ప్రచురితమయింది. ఈ సాంకేతిక పొరపాటుకు చింతిస్తూ, మావల్ల జరిగిన ఈ అసౌకర్యానికి క్షమాపణ కోరుతున్నాం.

- ఎడిటర్

## సమగ్రాభివృద్ధి... ప్రజా సంక్షేమానికి భరోసా కల్పించే బడ్జెట్

- మూల ధన వ్యయం పెంపుతో భవిష్యత్తుకు బాటలు
- వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణకు అద్భుత అవకాశం
- సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కేటాయింపులు
- పంచాయతీరాజ్ శాఖకు భారీ కేటాయింపులతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది
- రాష్ట్ర ప్రజల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ని స్వాగతిస్తున్నాం
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మీడియాతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**మంగళగిరి, మహానాడు:**

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పూర్తి స్థాయి భరోసానిస్తూ రూపొందించిన కూటమి ప్రభుత్వ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

ఓ వైపు రాష్ట్ర భవిష్యత్తుకు అవసరం అయిన మౌలిక వసతుల అభివృద్ధిని పెంచేందుకు మూలధన వ్యయాన్ని భారీగా పెంచి భవిష్యత్తుకు బాటలు వేస్తే, మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు తగిన కేటాయింపులు బడ్జెట్ లో చేశారని పేర్కొన్నారు. శాసన సభలో శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గా, వ్యవసాయ శాఖ మంత్రిఅచ్చెన్నాయుడు 2025, 2026 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు.

అనంతరం బడ్జెట్‌పై మనోహర్ , పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , శాసన సభ విప్ లు బొమ్మిడి నాయకర్ , అరవ శ్రీధర్, బొలిశెట్టి శ్రీనివాస్ , ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "మూల ధన వ్యయం భారీగా పెంచడం వల్ల మౌలిక సదుపాయాలు మెరుగుపర్చి, పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం కలుగుతుంది. గత ప్రభుత్వ పాలనలో పెట్టుబడుల సాధనకు నిధుల కేటాయింపుపై వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. కూటమి ప్రభుత్వం 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ. 47 వేల కోట్లను మూల ధన వ్యయం కింద ప్రతిపాదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి. దానికి ఈ రూ. 47 వేల కోట్ల మూలధనం ఉపయోగపడుతుంది. ఎన్నికలకి ముందు కూటమి పక్షాలైన జనసేన, టీడీపీ, బీజేపీ కలసి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ అమలుకు బడ్జెట్ లో చేసిన కేటాయింపులు అభినందనీయం.

పేద కుటుంబాలను ఆదుకోవడానికి రూపొందించిన పింఛన్ల పథకానికి పూర్తి స్థాయిలో కేటాయింపులు జరిగాయి. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే దీపం 2 పథకం అమలుకు రూ.2,601 కోట్లు కేటాయించడం జరిగింది. గత దీపావళికి ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఇప్పటికే 94 లక్షల మంది లబ్దిదారులకు ఉచితంగా గ్యాస్



సిలిండర్లు అందించాం.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఉపశమనం కలిగించేందుకు కేంద్రం నుంచి వచ్చే సాయంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ మేరకు రూ. 20 వేల చొప్పున రైతు సోదరులకు అందించేందుకు కేటాయించడం అభినందనీయం. మే మాసంలో తల్లికి వందనం పథకం కింద చదువుకునే బిడ్డలకు రూ. 15 వేల చొప్పున అందించేందుకు వీలుగా ఈ పథకానికి రూ. 9,407 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం.

### పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెట్టే విధంగా పంచాయతీరాజ్ శాఖకు కేటాయింపులు

పరిపాలన చేతకాక, వచ్చిన అవకాశాలు వినియోగించుకోక గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను ఏ విధంగా నిర్వీర్యం చేసిందో చూశాం. నిధుల వినియోగంలో జరిగిన అవకతవకలు అంతా చూశారు. జల్ జీవన్ మిషన్ కోసం గతంలో కేంద్రం నుంచి వచ్చిన రూ.13,499 కోట్లు అప్పటి ప్రభుత్వం సక్రమంగా వినియోగించలేకపోయింది.

పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ చేస్తున్నాం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్ నెట్వర్క్ పెంచే ప్రయత్నం మొదలు పెట్టారు.

ఈ ప్రక్రియలో భాగంగా 4,300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రాగా, ఇప్పటికే 3 వేల కిలోమీటర్ల మేర యుద్ధప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేశారు. మరో 1300 కిలోమీటర్లు మార్చి నెలాఖరులోపు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తున్నాం.

### ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చొరవతో జల జీవన్ మిషన్ గడువు పొడిగింపు

శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సూపర్ సిక్స్ పథకం ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు సరఫరా చేసే విధంగా కార్యక్రమం చేపట్టబోతున్నాం. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 95.44 లక్షల కుటుంబాలకు తాగునీటి సరఫరా కోసం ప్రతిపాదనలు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని జల జీన్ మిషన్ అమలు గడువు గత ఏడాదే ముగియగా, గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి గార్ల చలవతో ఈ పథకం మరో నాలుగేళ్లు కేంద్రం పొడిగించింది.

దీనికి చంద్రబాబు నాయుడుకి, పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి. వ్యవసాయ శాఖ నుంచి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ, ఉద్యానవన రంగాలకు రూ. 13,494 కోట్లు కేటాయించి అన్నదాతకు అన్ని విధాలా అండగా నిలిచే ప్రయత్నం చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం. ధాన్యం కొనుగోలు చేయడమే కాదు 5.5 లక్షల మంది రైతులకు రూ. 7,600 కోట్లకు పైగా మొత్తం 48 గంటల్లోనే చెల్లింపులు పూర్తి చేసి కూటమి ప్రభుత్వం వారి కళ్లలో ఆనందాన్ని నింపింది. రాబోయే రోజుల్లో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటాం.

### విద్యుత్ సబ్సిడీ ప్రకటనతో ఆక్వా రంగానికి ఊతం

పవన్ కళ్యాణ్ గతంలో పిఠాపురం నియోజకవర్గంలో చేబ్రోలు గ్రామాన్ని సందర్శించి పట్టు రైతుల ఆవేదనను తెలుసు కున్నారు. వారికి భరోసా ఇచ్చే విధంగా మంచి కార్యక్రమం తీసుకువస్తామని చెప్పారు. ఈ రోజు ఆ హామీని అమలు చేసే దిశగా ఉప ముఖ్యమంత్రి గారి ప్రతిపాదనలు ఆమోదిస్తూ లీఫ్ టూ క్లాత్ అనే కార్యక్రమాన్ని ఈ బడ్జెట్ లో ప్రతిపాదించడం అభినందనీయం. వైసీపీ ప్రభుత్వం ఆక్వా రంగాన్ని దెబ్బ కొట్టింది. ఒక మాఫియాలా ఏర్పడి రైతులను దెబ్బ తీసింది. ఆక్వా రంగానికి వాడే విద్యుత్ కు యూనిట్ కు రూ. 3.80 వసూలు చేశారు.

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు యూనిట్ రూపాయిన్నర ప్రతిపాదించి ఆ రంగాన్న ఆదుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లో ఒక మంచి ప్రభుత్వం ద్వారా మంచి పాలన అందిస్తాం. తెలుగు భాషాభివృద్ధికి కేటాయించిన నిధులను, పర్యాటక రంగాన్ని పరిశ్రమగా ప్రకటించడం పట్ల అభినందిస్తున్నాం. రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ ని జనసేన పార్టీ పక్షాన, పవన్ కళ్యాణ్ తరఫున స్వాగతిస్తున్నాం" అన్నారు.

## పోలీసుల్లో స్థైర్యం నింపిన బడ్జెట్ కేటాయింపులు

- గతంలో ఎప్పుడూ లేనంతగా హోంశాఖకు రూ.8,570 కోట్ల కేటాయింపులు
- ఇప్పటికే చెల్లించిన పెండింగ్ బకాయిలు రూ.250 కోట్లు
- 6,100 మంది పోలీసు కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తికి చర్యలు
- ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ దిశగా అడుగులు
- రూ.61.20 కోట్లతో పోలీస్ దళం ఆధునీకరణ పథకం పునరుద్ధరణ
- గంజాయి,డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు 'నవోదయం 2.0'
- సవాళ్లను అధిగమించడంలో చంద్రబాబుకు సాటిలేరు
- హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి:** కూటమి ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ అన్ని రంగాలకు తిరిగి ఊపిరిపోసిందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేనంతగా హోంశాఖకు రూ.8,570 కోట్లు బడ్జెట్ లో కేటాయించడం పోలీసుల్లో స్థైర్యం నింపిందన్నారు.

శాంతిభద్రతల బలోపేతంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పోలీస్ శాఖలో కనీస అవసరాలకు కూడా పైసా విదల్చకుండా గత ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. సామాన్యులు ప్రశాంతంగా బతకలేని విధంగా వైఎస్ జగన్ ఐదేళ్ల విధ్వంస పాలన సాగిందన్నారు.

సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటిని



నియంత్రించడమే లక్ష్యంగా ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా హోంశాఖలో పేరుకుపోయిన రూ.920 కోట్ల పెండింగ్ బకాయిలలో ఇప్పటికే రూ.250కోట్లు చెల్లించినట్లు హోంమంత్రి స్పష్టం చేశారు

'గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ'ని పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. 'ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఆఫ్ లా ఎన్ ఫోర్స్ మెంట్ (ఈగల్)' ఏర్పాటుకు బడ్జెట్ లో కేటాయింపులు జరిపినందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐ.టీ, విద్యా శాఖ మంత్రి లోకేశ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ దళం ఆధునీకరణ పథకం (ఎం.ఓ.పి.ఎఫ్) కింద రూ.61.20 కోట్లను విడుదల చేసినట్లు హోంమంత్రి అనిత వివరించారు.

గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు 'నవోదయం 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. పెట్రోలింగ్ సహా పటిష్ట నిఘా వ్యవస్థలో భాగంగా పోలీస్ వాహనాల కొనుగోలుకు బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. ఆల్కహాల్ డీ-అడిక్షన్ సహా వ్యసనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించిందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా మత్స్యకారులు అధికంగా ఉన్న నేపథ్యంలో మత్స్యకార భరోసా కోసం రూ. 450 కోట్లు కేటాయించడం పట్ల హోంమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

అసలైన సంక్షేమంతో పేద ప్రజలకు అండగా నిలబడేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు, ఆర్టీజీఎస్ కోసం రూ.101 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు, స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి రూ.3,486 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు కేటాయించడమే అందుకు నిదర్శనమన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను విరివిగా తీసుకువస్తుందన్నారు. అమరావతి, పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పిస్తూ రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

## సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం

- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలి
- బ్యాంకర్ల త్రైమాషిక సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం బేగంపేటలో బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. గత పది సంవత్సరాల పాటు పరిపాలించిన వారు సంక్షేమ కార్పోరేషన్లు అన్నిటిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. సబ్సిడీలు, మర్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్స్ తో కలిసి సుమారు 6,000 కోట్ల విలువైన ఉపాధి పథకాలను మార్చి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో ప్రారంభిస్తారని, స్వయం ఉపాధి పథకాల పంపిణీ, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఓ పండుగలా నిర్వహిస్తుందని తెలిపారు. ఇవి రాష్ట్ర జిడిపిని పెంచుతాయి అన్నారు.

రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్స్ పాత్ర కీలకమని, ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటిఐ ల అడ్వాన్స్మెంట్ ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను, రెప్పపాటు కూడా అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా, శాంతి భద్రతలు మంచి వాతావరణం కల్పించి ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్ లో 1.80 లక్షల కోట్ల




పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు.

వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పడమే కాదు చేసి చూపామని తెలిపారు. ఈ ఒక్క రంగానికి 52,000 కోట్లు కేటాయించామని తెలిపారు. రెండు నుంచి మూడు నెలల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద సుమారు 22 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. భారతదేశ చరిత్రలో ఇది ఒక రికార్డు అన్నారు.

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందని ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టినట్టు తెలిపారు. వెయ్యి మెగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకున్నట్టు వివరించారు. మహిళలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు.

మూసి నిర్వాసిత మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తాం అన్నారు. ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించినట్టు తెలిపారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ నగరంలో మహిళలకు ఆర్థిక చేయూత ఇస్తాం అన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే %మీూవీజు% సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బ్యాంకర్లు ఆర్థిక చేయుత అందించాలి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకు పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది అన్నారు.

వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని బడ్జెట్ కు ముందు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. 10 సంవత్సరాల తర్వాత సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది అందుకు అనుగుణంగా బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

06

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, మార్చి 2025

# ఐఏఎస్ అధికారి శివశంకర్ తెలంగాణ క్యాడర్ కాదు!

- కేంద్రం ఉత్తర్వులు ట్రిబ్యునల్ కొట్టివేత



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారి శివశంకర్ ను తెలంగాణ వాసిగా పరిగణిస్తూ రాష్ట్ర పునర్విభజన సందర్భంగా అధికారుల విభజన లో భాగంగా ఆయనను తెలంగాణ క్యాడర్ కు బదలాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ ఈ ఉత్తర్వులను కొట్టివేసింది. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం జారీ చేసిన నియమాల ఆధారంగా పరిశీలిస్తే శివశంకర్ ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వారని, ఈ దృష్ట్యా ఆయనను ఆంధ్ర ప్రదేశ్ ఐఏఎస్ క్యాడర్‌కు చెందిన అధికారిగా పరిగణిస్తూ తగు ఉత్తర్వులు నాలుగు వారాల్లో జారీ చేయాలని ఆదేశించింది.

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ఉత్తర్వుల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని బసవరాజు పట్నే, వరుణ్ సింధు కౌల్‌తో కూడిన పరిపాలనా ధర్మాసనం ఆదేశించింది.

శివశంకర్ తరపున న్యాయవాది వాసిరెడ్డి ప్రభునాథ్, రవితేజ పదిరిలు వాదనలు వినిపించారు.

## వక్ఫ్ బోర్డుకు ఆదాయం పెంచే దిశగా అడుగులు

- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా డైరెక్ట్ మేనేజ్మెంట్‌లో ఉన్న దర్గాలకు టెండర్లు పిలుస్తాం.
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్



**విజయవాడ:** వక్ఫ్ బోర్డుకు ఆదాయం పెంచే విధంగా అడుగులు వేస్తున్నామని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఈ మేరకు వేసిన తొలి అడుగులోనే విజయం సాధించామని ఆయన తెలిపారు. కర్నూల్ జిల్లా ఎల్లార్తి గ్రామం షేక్ షావలి షాషావలి దర్గా టెండర్ల ద్వారా వక్ఫ్ బోర్డు కు ఆదాయం పెంచామని అన్నారు.

రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ బోర్డు పరిధిలో డైరెక్ట్ మేనేజ్మెంట్ లో ఉన్న దర్గాలకు టెండర్ల పిలుస్తామని తద్వారా వక్ఫ్ బోర్డు కు ఆదాయం పెరుగుతుందని ఆయన వివరించారు. వక్ఫ్ బోర్డు ను పారదర్శకంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు. వక్ఫ్ బోర్డ్ కు ఆదాయాన్ని పెంచడంతో పాటు, వక్ఫ్ బోర్డు ఆస్తుల ఆక్రమణలను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తామని, రానున్న రోజుల్లో వక్ఫ్ బోర్డు అభివృద్ధి, ముస్లిం సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తానని అన్నారు.

## బ్యారక్ మార్చాలని వంశీ పిటిషన్



**విజయవాడ:** తన బ్యారక్ మార్చాలని వైసీపీ నేత వల్లభనేని వంశీ విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టును కోరారు. ఈ మేరకు ఆయన తరఫు లాయర్లు పిటిషన్ వేశారు. బ్యారక్ను మార్చడం కుదరకపోతే, కొందరు ఖైదీలను తన గదిలో ఉంచాలని విన్నవించారు. తనకు 6-4 సైజ్ బ్యారక్ ఇచ్చారని, అందులో మంచం కూడా పట్టడం లేదని పిటిషన్లో పేర్కొన్నారు. కాగా తనకు ఆస్తమా ఉందని, సెల్లో తనకు తోడుగా మరొకరని ఉంచాలని నిన్న జడ్జిని వంశీ కోరిన సంగతి తెలిసిందే.

## దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన ఐఏఎస్ అధికారిణి



**హర్యానా:** హర్యానాలోని మహేంద్రగఢ్ జిల్లాకు చెందిన దివ్య తన్వర్ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. BSC డిగ్రీ పూర్తి చేసిన వెంటనే యూపీఎస్సీ సివిల్స్‌పై దృష్టి పెట్టింది. గురువుల ప్రోత్సాహంతో కోచింగ్ తీసుకుంది. 21 ఏళ్ళకి తన తొలి ప్రయత్నంలో 438వ ర్యాంకు సాధించి IPS అయ్యింది. 22 ఏళ్లకి రెండోసారి ఆల్ ఇండియా 105వ ర్యాంకు కొట్టి ఐఏఎస్ అధికారిణి అయ్యింది. దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన ఐఏఎస్ అధికారిణిగా అందరి దృష్టిని ఆకర్షించింది.

## మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు



**విజయవాడ:** రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్యా శాఖ నిర్ణయించింది.. వారం రోజుల నుంచి రాష్ట్రం లోని చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. దీంతో మార్చి మొదటి వారం నుంచే ఒంటిపూట బడుల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. దీనిపై విద్యా శాఖ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## వెలిగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.359 కోట్లు

- ఆ నిధులు ప్రాజెక్టు పనులకు అస్సలు సరిపోవు
- వెంటనే ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించాలి
- రైతులంటే చంద్రబాబుకు ఎందుకంత చిన్నచూపు?
- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ డిమాండ్



**తాడేపల్లి:** ఈ ఏడాది వార్షిక బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టుకు చాలా తక్కువ నిధులు కేటాయించి, అన్యాయం చేస్తున్నారని యర్రగొండపాలం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆక్షేపించారు. ప్రాజెక్టు పనులకు కేవలం రూ.359 కోట్లు కేటాయించారన్న ఆయన, ఈ నిధులు ఆ పనులకు ఏ మాత్రం సరిపోవని చెప్పారు. ఇంకా ఆర్ అండ్ ఆర్ (రీహ్యాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) ప్యాకేజీ కింద రూ.1000 కోట్లు కావాల్సి ఉండగా, కేవలం రూ.116 కోట్లు మాత్రమే కేటాయించారని దుయ్యబట్టారు.వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా వెంటనే తగిన నిధులు కేటాయించాలన్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే, అసలు రైతులంటే సీఎం చంద్రబాబుకు ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నించారు.

పశ్చిమ ప్రకాశం జిల్లాలో వైయస్సార్‌సీపీ బలంగా ఉండడంతో, ఆ ప్రాంతానికి జీవనాడిగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబు వక్రబుద్ధి ప్రదర్శిస్తున్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులపై సీఎం చంద్రబాబుకు కొంత కూడా చిత్తశుద్ధి లేదు. ప్రక్యాశం జిల్లాలో కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు ఈ విధంగా నిర్వీర్యం చేస్తుంటే టీడీపీ ఎమ్మెల్యేలు కనీసం నోరెత్తక పోవడం దుర్మార్గం. కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైనా, ఈ ప్రాజెక్టు కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. దాదాపు 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 25 లక్షల మందికి తాగునీరు అందించే మహత్తరమైన వెలిగొండ ప్రాజెక్టుపై టీడీపీ కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులో ముఖ్యమైన రెండు టన్నెల్స్ పనులు దాదాపు పూర్తయ్యా. కొద్దిపాటి ఫినిషింగ్ పనులు మాత్రమే మిగిలాయి. వాటిని కూడా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును పట్టించుకోని సీఎం చంద్రబాబు, మార్కాపురం ప్రాంతాన్ని జిల్లాగా మారుస్తామంటూ కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తున్నారు. కూటమి నేతలు ఇకనైనా మొద్దు నిద్ర వీడాలని, వెలిగొండ ప్రాజెక్టు పనుల పూర్తికి తగిన నిధుల కేటాయించేలా సీఎంపై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు.

# మంగళగిరి-తెనాలి-నారా కోడూరు మధ్య రోడ్లకు మహర్దశ

- మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభం
- మంగళగిరి-తెనాలి-నారాకోడూరు మధ్య నాలుగు లేన్లుగా నిర్మాణం
- మంత్రి చొరవతో అభివృద్ధి దిశగా ఆయా ప్రాంతాలు






**మంగళగిరి:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంగళగిరి - తెనాలి - నారా కోడూరు మధ్య రోడ్లకు మహర్దశ పట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలో కీలక రోడ్లు, ప్రజలు నిత్యం రాకపోకలు అధికంగా సాగించే మార్గాలైన తెనాలి - గుంటూరు వయా నారా కోడూరు, తెనాలి - విజయవాడ వయా మంగళగిరి రహదారుల విస్తరణకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

తెనాలి నుంచి గుంటూరు మార్గంలో నారా కోడూరు వరకు, తెనాలి - విజయవాడ మార్గంలో మంగళగిరి హైవే వరకు 4 లైన్లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అధికారులు డీపీఆర్ రూపకల్పన పనులు ప్రారంభించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి. గుంతల రోడ్లతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, మంగళగిరి నుంచి నారా లోకేష్ అత్యధిక మెజార్టీతో గెలవడంతో ఈ ప్రాంత రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. అనతి కాలంలోనే ఆయా గ్రామాల మధ్య తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మంగళగిరి - తెనాలి- నారా కోడూరు మధ్య 40.05 కి.మీ రహదారులను నాలుగు వరుసలకు విస్తరణ కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తయారీ పనులను శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఇందు కోసం ప్రభుత్వం రూ. కోటి 12 వేలు విడుదల చేసింది. దీనితో అధికారులు, ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి డీపీఆర్ నివేదిక సిద్ధం చేస్తున్నారు. విస్తరణకు అవసరమైన కొలతలు సేకరిస్తున్నారు.

# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

- దావోస్‌లో రికార్డు స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించాం
- కొత్త క్లీన్ అండ్ గ్రీన్ పవర్, MSME పాలసీలకు అద్భుతమైన స్పందన
- యూరోపియన్ యూనియన్ దేశాలు భారత్ రాష్ట్రాలతో నేరుగా పనిచేయవచ్చు
- తెలంగాణలో వ్యాపార అనుకూల విధానాలు
- యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సుల ఓన్ డెర్ లీఎన్ బృందానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,మహానాడు:**

పెట్టుబడులకు యువ రాష్ట్రమైన తెలంగాణ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సుల ఓన్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఢిల్లీలో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విందు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హాజరై భారతదేశ వాణిజ్య అభివృద్ధిలో తెలంగాణ పాత్రను, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అతిథులకు వివరించారు. సమావేశములో యూరోపియన్ యూనియన్ కమిషన్ సభ్యులు, యూరప్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో వ్యాపార అనుకూల విధానాలు రూపొందించడం, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో విశేష ప్రతిభ కనబరుస్తూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని విందు సమావేశానికి హాజరైన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందానికి వివరించారు.

పాలకులు మారడం సాధారణం, కానీ కొన్నిసార్లు కేవలం మార్పు కోసమే పాత విధానాలు రద్దు చేస్తారు. అయితే తెలంగాణలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉందని తెలిపారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఒక ప్రభుత్వం తర్వాత మరో ప్రభుత్వం వచ్చినప్పటికీ,రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే విధానాలు కొనసాగించ బడుతున్నాయి అన్నారు.

గత సంవత్సరం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గత సర్కారు అమలు చేసిన మంచి విధానాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కొన్ని కీలకమైన పాలసీల్లో లోటును గుర్తించి అభివృద్ధికి అనుకూలమైన కొత్త విధానాలను అమలు చేస్తున్నాం అన్నారు.

ఇందుకు ఉదాహరణగా చూస్తే.. గ్రీన్ ఎనర్జీ పై ఒక క్లీన్ అండ్ గ్రీన్ పాలసీని ప్రారంభించాము. గత ప్రభుత్వం ఇలాంటి విధానాన్ని రూపొందించలేదు, అయితే ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు అడుగులు వేస్తూ ఉండడంతో మేము సమగ్ర గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించాం. ఈ విధానానికి పరిశ్రమలు, డేటా సెంటర్లు, వినియోగదారుల నుంచి విశేష ప్రశంసలు అందాయి అని వివరించారు. మరో ప్రధాన అంశం MSME (సూక్ష్మ, చిన్న, మధ్యతరః) పై కొత్త పాలసీని రూపొందించాము. గత ప్రభుత్వంలో ఒక సాధారణ పారిశ్రామిక విధానం ఉండేది, అది పెద్ద కంపెనీలకు మేలు చేసే విధంగా ఉండేది. కానీ MSMEలు పరిశ్రమల అభివృద్ధికి, పెద్ద సంఖ్యలో ఉపాధికి వెన్నుముక వంటివి అని మేము భావించాం. అందుకే అనేక రకాల ప్రోత్సాహాలతో కూడిన కొత్త MSME పాలసీని తీసుకొచ్చినట్టు తెలిపారు.

తెలంగాణలో "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్తు, పారిశుద్ధ్య వ్యవస్థ, రవాణా వంటి నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రూపొందిస్తున్న పాలసీలకు పెట్టుబడిదారుల నుంచి విశేష మద్దతు, విశ్వాసానికి దావత్ లో కుదిరిన వ్యాపార ఒప్పందాలు నిదర్శనం అన్నారు. భారత దేశంలోనే మొదటిసారి యువతకు ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ అందించేందుకు "యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ"ని స్థాపించాం అన్నారు. యూనివర్సిటీలో ప్రతి కోర్సును పరిశ్రమల భాగస్వామ్యంతో రూపొందించాం, వాళ్లే పాఠాలు బోధిస్తారు, ఇది మా స్కిల్ యూనివర్సిటీ ప్రత్యేకత అని తెలిపారు.

భారత్ ఒక విభిన్న దేశం, ఈ దేశంలోని ప్రతి రాష్ట్రం ప్రత్యేకమైన పాలసీలు, పాలన, ప్రాధాన్యతలు ఉంటాయని దేశ సమాఖ్య నిర్మాణం ఇందుకు అనుకూలంగా ఉందని తెలిపారు. యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు మీ వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలను అభివృద్ధి చేసుకునేందుకు భారతదేశంలోని రాష్ట్రాలతో నేరుగా పని చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు.

తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించాల్సిందిగా యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సుల ను కోరుతున్నాను. యూరోపియన్ యూనియన్ దేశాలకు చెందిన పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వర్గాలకు తెలంగాణను పరిచయం చేయడానికి యూరోపియన్ యూనియన్ అధ్యక్షుని సహకారం ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. సమావేశంలో %జ××% ప్రెసిడెంట్ సంజీవ్ పురి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ డొల్ల.. రైతులు గుల్ల

- కేంద్రం ఇచ్చేది కాకుండా రూ.20 వేలు ఇస్తామన్నారు
- ఇప్పుడు దాంతో కలిపి అంటూ, రైతులకు మోసం
- నాడు వైయస్సార్సీపీ వేరుగా ఇచ్చినా చంద్రబాబు విమర్శ
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి.



**తాడేపల్లి:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు కాడి వదిలేసే పరిస్థితి వస్తుందని, చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు వ్యవసాయం దండగ అనే రీతిలో ఈ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన పదవిని కాపాడుకోవడానికి లోకేష్‌ను పొగిడే స్థాయికి దిగజారిపోయారని ఆయన విమర్శించారు.

అన్నదాత సుఖీభవకు కేటాయింపులు చూస్తే లబ్ధిదారులను తగ్గించే కుట్ర కనిపిస్తోందని చెప్పారు. పంటలకు మద్ధతు ధరలేక ఒక రైతులు అల్లాడిపోతున్నా వారి గురించి పట్టించుకోకుండా ధరల స్థిరీకరణ నిధికి కేవలం రూ.300 కోట్లు కేటాయించారని దుయ్యబట్టారు. ఇకపై రైతులు మద్ధతు ధర కోరుకోవడం ఎండమావే అవుతుందని కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏం చేస్తాడో చెప్పుకోలేని పరిస్థితుల్లో ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో చంద్రగుప్త మౌర్యుడి గురించి ప్రస్తావించారు. తన పదవిని కాపాడుకోవడానికి నారా లోకేష్‌ను పొగడ్తలతో ముంచెత్తే దుస్థితికి పయ్యావుల దిగజారిపోయారు.

విత్తనం నుంచి అమ్మకం వరకు గత వైయస్సార్సీపీ పాలనలో రైతులకు అండగా నిలబడితే నేడు కూటమి పాలనలో రైతులకు కష్టాలు తప్పడం లేదు. పీఎం కిసాన్ సాయంతో కలిపి రైతు భరోసా అమలు చేస్తున్నారని వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని విమర్శించిన చంద్రబాబు, తాము అధికారంలోకి వస్తే, కేంద్రం ఇచ్చేది కాకుండా రూ.20 వేల చొప్పున ఇస్తామని ప్రచారం చేశారు. కానీ, ఇప్పుడు కేంద్రం ఇచ్చే సాయాన్ని కలిపి అన్నదాత సుఖీభవలో రూ.20వేల చొప్పున ఇస్తామని ప్రకటించి, రైతులను మోసం చేస్తున్నారు. ఈ పథకానికి రూ.10,706 కోట్లు అవసరం కాగా, కేవలం రూ.6300 కోట్లు కేటాయించి మిగతాది కేంద్రం ఇచ్చే దాంట్లో సర్దుబాటు చేస్తామంటున్నారు. ఇంతకన్నా మోసం ఇంకోటి ఉంటుందా?

నిజానికి ఆనాడు రైతు భరోసా కింద ఏడాదికి రూ.12,500 ఇస్తామని ప్రకటించినా, పీఎం కిసాన్ రూపంలో కేంద్రం రూ.6 వేలు సాయం చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రం ఇచ్చే సాయాన్ని రూ.13,500లకు పెంచి నాలుగేళ్ల ఇస్తామన్న పథకాన్ని ఐదో ఏడాదికి కూడా పొడిగించి రైతుల పట్ల ఉన్న ప్రేమను జగన్ నిరూపించుకున్నారు.

ధరల స్థిరీకరణ నిధి కింద కేవలం రూ.300 కోట్లు కేటాయించడం చూస్తే, పంటలకు మద్దతు ధర దక్కడం ఎండమావిగానే కనిపిస్తోంది. ఇప్పటికే మద్ధతు ధర దక్కక మిర్చి రైతులు అల్లాడిపోతున్నారు. ధరల స్థిరీకరణ నిధి కింద నాడు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3 వేల కోట్లు కేటాయించింది. ఇప్పుడు అందులో పదో వంతు మాత్రమే ప్రతిపాదించారు. దీని వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండబోదు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు పరిచయం చేసి విత్తనం నుంచి అమ్మకం వరకు రైతుకు అండగా నిలిచిన ఆర్బీకేల ఊసే బడ్జెట్‌లో కనిపించలేదు.

గత వైయస్సార్సీపీ పాలనలో పాడి రైతులకు మేలు చేసిన అమూల్ సంస్థ పేరే ఎత్తకపోవడం చూస్తుంటే హెరిటేజ్‌కి లబ్ధి చేకూర్చాలన్న లక్ష్యం స్పష్టంగా కనపడింది. బడ్జెట్ డొల్ల.. రైతులు గుల్ల.. అనేలా ఈ వ్యవసాయ బడ్జెట్ ఉంది.

ప్రచారం మోత, పథకాలకు కోత, ప్రజలకు వాత, ఇది మన తలరాత అని బాధపడాల్సిన బడ్జెట్ ఇది. అందుకే ఈ బడ్జెట్‌ను తమ పార్టీ వ్యతిరేకిస్తోందని కాకాణి గోవర్ధన్‌రెడ్డి వివరించారు.



## పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా?

- పరాకాష్టకు చేరిన ప్రజాపాలన
- విషాదంలో మంత్రుల వినోదం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్:** పరాకాష్టకు చేరిన ప్రజాపాలన. విషాదంలో మంత్రుల వినోదం. హెలికాప్టర్ యాత్రలు .. చేపకూర విందులు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం.

"అన్నం వండలేదు గుడిలో తినండి" అని విద్యార్థులకు ఆదేశాలు ఇచ్చిన నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు.

అయితే మధ్యాహ్న భోజనం గుడిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి వంట చేయడం మానేశిన హాస్టల్ సిబ్బంది. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక పస్తులు ఉన్న విద్యార్థులు.

పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు, విద్యార్థుల తల్లితండ్రులు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా ?

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 01, మార్చి 2025 ‖



# నడి సముద్రంలో భారీ అగ్ని ప్రమాదం

- ప్రమాదంలో 18 మంది ప్రాణాలు



**ముంబై:** అలీబాగ్ కోస్టల్ తీరానికి దాదాపు 6 నుంచి 7 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. రాకేష్ గన్ కు చెందిన ఒక ఫిషింగ్ బోట్ అగ్నికి ఆహుతైంది. రాకేష్ గన్ కు చెందిన ఒక ఫిషింగ్ బోట్ అగ్నికి ఆహుతైంది. సమాచారం అందిన వెంటనే ఇండియన్ కోస్టల్ గార్డ్స్, నావికా దళం అప్రమత్తమయ్యారు. హుటాహుటీన ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకుని పడవలో ఉన్న 18 మంది సిబ్బందిని సురక్షితంగా రక్షించ గలిగారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

అగ్ని ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మునుముందు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సముద్ర భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం ఇంకా అగ్నిమాపక చర్యలు కొనసాగుతున్నాయి. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన వీడియో దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# ప్రాణాలంటే కాంగ్రెస్ నాయకులకు లెక్కలేదు

- గ్రామాల వారీగా కులాల జనాభాను బహిర్గతం చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదు
- నాగర్ కర్నూల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నాగర్ కర్నూల్:** 8 మంది ప్రాణాలు ఎస్ఎల్బీసీ సొరంగంలో కొట్టుమిట్టాడుతుంటే కాంగ్రెస్ నాయకులు పార్టీ సమావేశానికి వెళ్లారు. ఒక్క మంత్రి కూడా సంఘటనా స్థలం వద్ద ఇప్పుడు లేరంటే ప్రాణాలంటే కాంగ్రెస్ నాయకులకు లెక్కలేదు. కేసీఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ ను 11.5 కిమీ తవినప్పుడు ఒక్క ప్రమాదం కూడా జరగలేదు. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగినట్లు కార్మికులు చెబుతున్నదాన్ని బట్టి అర్థమవుతోంది

మట్టి, రాళ్లు పడుతున్నాయని కార్మికులు చెబుతున్నా ఏం కాదని చెప్పి పని చేయించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ది. పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ 60 శాతానికి పైగా పూర్తయ్యాయి. కేసీఆర్ ప్రభుత్వం నార్లాపూర్ వద్ద పంప్ హౌజ్ ను కూడా ప్రారంభించింది. ఇప్పుడున్న ప్రభుత్వం నిజంగా నీళ్లు ఇవ్వాలనుకుంటే 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి వ్యవస్థ సిద్ధంగా ఉంది.

గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదు. కొడంగల్ – నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల పాలమూరు రంగారెడ్డి కంపోనెంట్స్ తీసివేయడం వల్ల 4.5 లక్షల ఎకరాలకు నష్టం జరుగుతుంది. ఈ ప్రాజెక్టుకు బీమా నుంచి కాకుండా, జూరాల నుంచి నీటిని తీసుకుంటే మంచిదని ఇంజనీర్లు చెబుతున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు సక్రమంగా, సకాలంలో రైతులకు యూరియా లభించేది. కానీ ఇప్పుడు ఎందుకు రైతులకు యూరియా అందుబాటులో లేదు ?

కేంద్రంతో కొట్లాడి కేసీఆర్ రాష్ట్రానికి ఎంత మేర యూరియా అవసరం అవుతుందో ముందె తెప్పించేవారు. టన్నెల్ కరెంటు బిల్లును ప్రభుత్వమే కట్టాలని గతంలో కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. తక్షణమే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మహిళలకు నెలకు 2500, ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో కనీసం సరైన భోజనం పెట్టడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన బిడ్డలు చనిపోవడం మొదలైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఫీజు రీయింబర్స్ జరగక చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వాళ్లకు నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం, ప్రజలను నిర్లక్ష్యం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దవాళ్లవైపే చూస్తుంది. ప్రజల వైపు కాదు. కుల సర్వేకు సంబంధించి గ్రామాల వారీగా కులాల జనాభాను బహిర్గతం చేయాలి.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

08

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, మార్చి 2025 ||



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల వాల్ పోస్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు , ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ , సహ అధ్యక్షులు శ్యామ్ , సచివాలయ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు ఇరగోటి నాగరాజు, గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా సంఘం నేతలు జి.దీపారెడ్డి, కన్వీనర్ జె.సుజాత, లతా (సహాయ కార్యదర్శి), పరమేశ్వర్ రెడ్డి, డాక్టర్ రామారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, డాక్టర్ శ్రీరామ్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబును కలిసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి

- అభినందించిన సీఎం
- రాజధానిపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచన

**అమరావతి:** అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులైన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. వైష్ణవిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ సీఆర్డీయే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబును వైష్ణవి సచివాలయంలో శుక్రవారం కలిశారు. అతిచిన్న వయసులోనే అంబాసిడర్‌గా నియమితులైన వైష్ణవిని సీఎం అభినందించారు.

రాష్ట్రాభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని, అలాంటి వారికి వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. అమరావతి కోసం విరాళాలు సేకరించాలన్నది తన లక్ష్యమని వైష్ణవి సీఎంకు వివరించగా...యువతకు వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అన్నారు. రాజధానిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను, సంబంధిత అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం సూచించారు. అంబుల వైష్ణవి గతేడాది జూన్‌లో రాజధానికి రూ.25 లక్షలు, 2019కి ముందు పలుసార్లు కలిపి రూ.25 లక్షలను విరాళంగా అందించారు.

## మోకాళ్లలోతు మంచులో సహాయక చర్యలు

**ఉత్తరాఖండ్:** ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలోని మానాలో పెద్ద హిమపాతం సంభవించడంతో 57 మంది BRO కార్మికులు మంచు కింద చిక్కుకున్నారు. దీంతో వారిని కాపాడేందుకు సైన్యం,



ITBP రంగంలోకి దిగాయి. మోకాలిలోతులో మంచు పేరుకు పోవడం, మంచు కురుస్తుండటంతో సహాయక చర్యలకు అంతరాయం కలుగుతోంది. ఇప్పటివరకు వారిలో 10 మందిని రక్షించగా, 47 మంది ఆచూకీ తెలియలేదు. సహాయక చర్యలకు సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

## ఆ ఇళ్లను కూల్చబోం: హైడ్రా రంగనాథ్

**హైదరాబాద్:** సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్పల్లి నల్ల చెరువు, ఉప్పల్ నల్ల చెరువు, భుమ్రుఖ్ ఉద్దీన్ దౌలా చెరువులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం పరిశీలించారు. చెరువుల బఫర్ జోన్లలో ఇంటి స్థలాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం TDR కింద సహాయం అందిస్తుందని చెప్పారు. ఇప్పటికే నివాసాలున్న ఇళ్లను కూల్చబోమన్నారు. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, సుందరీకరణ పనుల్లో ఎక్కడా నివాసాలను తొలగించమని స్పష్టం చేశారు.



## మార్చి 6న తెలంగాణ కేబినెట్ భేటీ

**హైదరాబాద్:** తెలంగాణ కేబినెట్ మార్చి 6న భేటీ కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం కాబోతున్న మంత్రివర్గం పలు కీలక



అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహణ, బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త రేషన్ కార్డుల పంపిణీ, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ డెసిషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది.







## మచ్చలేని పార్టీ బిజెపి

- బీజేపీ కండువా కప్పుకున్న అమ్మ హాస్పిటల్ డాక్టర్లు దుర్గా శ్రీలక్ష్మి, పవన్ కుమార్ ల తో పాటు చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీ దేవీ
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, బీజేపీ ఎంఎల్ఏ సుజనా చౌదరి
- మచ్చలేని పార్టీ కావడతో బిజెపిలో చేరాం : డాక్టర్ దంపతులు
- ఎంపీ, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి

**విజయవాడ:** ఏపీ బడ్జెట్ ప్రజాహిత బడ్జెట్‌గా బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి అభివర్ణించారు. అసెంబ్లీలో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తాం. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలోకి వస్తుంది. బిజెపి వాణి ఎప్పుడూ ప్రజా వాణి. సమస్యలపై స్పందించడం, ప్రజల మాట వినిపించడం బిజెపి విధానం.

రాజకీయంలో మచ్చలేని పార్టీ బిజెపి అని చెప్పగలం. వేలెత్తి చూపలేని పార్టీగా మోదీ పాలనలో బిజెపి ఉంది.గతంలో స్కాముల ప్రభుత్వాలు చూసాం.. మోదీ నేతృత్వంలో స్కీముల ప్రభుత్వాం చూస్తున్నాం. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే 52% ఓట్లు బిజెపికి వస్తాయని ఇండియా టుడే సర్వేలో తేలింది. బీజేపీలో చేరికలు కొనసాగుతాయి. ఎమ్మెల్యే సుజనా చౌదరి చెప్పినట్టు పశ్చిమ విజయవాడలో తగ్గిన 50వేల ఓట్లు కూడా బిజెపికి వస్తాయి. ఎమ్మెల్యే సుజనా చౌదరి బిజెపి లో చేరిన వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథి,బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ తదితరులు పాల్గొన్నారు



## ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి

- మహిళల కోసం ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్క్
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్:** లక్డీకాపూల్ రెడ్ హిల్స్ లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ టీసీసీఐ) భవన్ లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్ ప్రైజెస్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన “రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎంఎస్ఎంఈ(ఎంఎస్ఎంఈ) 2024: ఎ టోకెన్ ఆఫ్ గ్రాటిట్యూడ్ టూ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ” కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ‘మినీ ఇండస్ట్రియల్ పార్క్’ను మహిళల కోసం అభివృద్ధి చేస్తాం. ఈ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తాం. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే ఈ సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్ లో దళితులకిచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. కాంగ్రెస్ అంటేనే దళితులు.. దళితులు అంటేనే కాంగ్రెస్. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే.

ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. 2017 నుంచి సబ్సిడీల కింద పారిశ్రామికవేత్తలకు అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైగా ఉన్నాయి. వీటిలో రూ.2200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాలి. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెల(మార్చి) చివరి నాటికి రూ.300 కోట్లు చెల్లిస్తాం.

దేశంలో ఎక్కువ మంది కార్మికులు ఎంఎస్ఎంఈ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. కానీ.. దురదృష్టవశాత్తు ఇప్పటీ వరకూ ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకంగా పాలసీ అంటూ ఏదీ లేదు. రాహుల్ గాంధీ సూచనల మేరకు మేం ప్రత్యేకంగా పాలసీని తీసుకొచ్చాం. క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా అధ్యయనం చేసి.. నిపుణులను భాగస్వామ్యం చేసి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పాలసీని రూపొందించాం. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల కోరిక మేరకు.. వారికి మరింత ప్రయోజనం చేకూరేలా ఈ పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ ను




తయారు చేస్తాం.

ప్రొక్యూర్ మెంట్, కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తాం. శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రత్యేక పాలసీలను తీసుకొస్తాం. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. పరిశ్రమల స్థాపనలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది.

బ్యాంక్ ల నుంచి రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. కుటీర పరిశ్రమలకు అండగా నిలుస్తాం. వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందం తమిళనాడు, కర్ణాటకలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంది. ఆయా ప్రభు




త్వాలు దళిత పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలపై ప్రత్యేకంగా అధ్యయనం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటుంది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, కడియం శ్రీహరి, రాంచందర్ నాయక్, మందుల సామేల్, వెడ్మ భోజ్జు, నాగరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ అబద్దాల బడ్జెట్‌తో మీరేం చేస్తారు?

- అబద్దాలు, అంకెల గారడీలు బాబుకి అలవాటే
- పోలవరం, అమరావతి కష్టమే
- ఉద్యోగులకు, నిరుద్యోగులకు భరోసా ఏదీ?
- బడ్జెట్ పై బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఘాటు విమర్శ

**అమరావతి:** “ఈ బడ్జెట్ తో మీరేం చేస్తారు? అమరావతి కడతారా? పోలవరం పూర్తి చేస్తారా? ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తారా? నిరుద్యోగ భృతి ఇస్తారా? విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లిస్తారా? ఆడబిడ్డ నిధి, యువగళం నిధి ఇస్తామని హామీ ఇచ్చి, ఈ బడ్జెట్ లో కూడా ఎగ్గొట్టారు. అసలు రంగాలకు వదిలేసి.. కొసరుకి అధిక ప్రాధాన్యత ఇచ్చారు.. ఈ బడ్జెట్ రాష్ట్రానికి, ప్రజలకు నిరూపయోగం” అంటూ బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ధ్వజమెత్తారు.. ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

పోలవరం ప్రాజెక్టుకు 6705 కోట్లు కేటాయించారు.. ఓ వైపు ప్రాజెక్టుని 2027 నాటికి పూర్తి చేస్తాం అంటున్నారు.. కేంద్రం నుండి పూర్తిగా నిధులు రావడం లేదు, రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు పూర్తిగా లేవు.. అక్కడ చూస్తే పునరావాస, ఇళ్ల నిర్మాణాలు, ప్యాకేజీ, భూ సేకరణ ప్రక్రియ ఏది పూర్తి కాలేదు.. ఈ ఏడాది కనీసం 20 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన ప్రాజెక్టుకి 6705 కోట్లుతో ఏం చేస్తారని ప్రశ్నించారు..

కలల రాజధాని అమరావతి.. రాష్ట్ర భవిష్యత్తు మొత్తం రాజధానిపై ఆధారపడి ఉంది.. అమరావతి నిర్మాణం మూడేళ్లలో అన్నారు, కానీ ఈ బడ్జెట్ లో ప్రత్యేక నిధులు ఇవ్వలేదు.. ఓ వైపు 42 వేల కోట్లతో పనులు అంటున్నారు, టెండర్లు అంటూ హడావిడి చేస్తున్నారు.. ఈ నిధుల సర్దుబాటు ఎలా చేస్తారు.?

ఉద్యోగులకు %×=/ ణూ% లు బకాయిలు ఉన్నాయి. వాటిపై ఒక స్పష్టత లేదు. ఉద్యోగులను నిలువునా మోసం చేసిన ప్రభుత్వం ఇది. ఇప్పటికే ఉద్యోగ వర్గాల్లో అసమ్మతి, అసంతృప్తి పెరిగింది. ఈ బడ్జెట్ తో ఉద్యోగుల విషయంలో



బాబు వైఖరి “ఏరు దాటాక తెప్ప తగలేయ్యడం” అనేది స్పష్టమైందనీ రామచంద్ర యాదవ్ దుయ్యబట్టారు.

నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారు? ఆడబిడ్డ నిధి విషయంలో క్లారిటీ లేదు. సూపర్ సిక్స్ లో ఒక్క హామీ మాత్రమే అరకొరగా అమలు చేశారు. మరో రెండు హామీలకు ఈ బడ్జెట్ లో నిధులిచ్చారు.

కానీ మిగిలిన హామీల మాటేమిటి? రాష్ట్రంలోని చాలా వర్గాలను ఈ ప్రభుత్వం మోసం చేస్తుంది.

పోలవరం సహా వెలిగొండ, హంద్రీనీవా, గాలేరు నగరి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదు. అంకెల గారడీతో రూ. 3.22 లక్షల కోట్లు అంటూ గొప్పలు చేస్తున్నారే తప్ప వాస్తవానికి ఇది మోసపూరిత బడ్జెట్ అంటూ రామచంద్ర యాదవ్ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు.




## మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదు

- దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలి
- తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను తక్కువ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నాగర్ కర్నూల్:** బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలి. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచీ నేను వాదిస్తున్నాను. ప్రభుత్వం దిగొచ్చి మూడు బిల్లులను పెట్టాలని ప్రతిపాదించాము. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదు. కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుడు తడకగా ఉంది. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలింది. ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలి? కుల సర్వేపై ప్రభుత్వం విస్తృత ప్రచారం ఎందుకు కల్పించలేదు ? తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను తక్కువ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం.

చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోంది. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేది. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవసరం. దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 01, మార్చి 2025 ‖






# తల్లి లేని బాలికపై అర్ధరాత్రి అఘాయిత్యం!

- కేసు పెడితే చంపుతామంటూ నిందితుల బెదిరింపులు
- న్యాయం చేయాలంటూ గ్రీవెన్స్ లో బాధితులు మొర
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, లీడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావు

**మంగళగిరి, మహానాడు:** ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలానికి చెందిన 17 ఏళ్ల తల్లి లేని బాలికపై అర్ధరాత్రి సమయంలో మిద్దె పాపారావు, మిద్దె ఈశ్వర్, మిద్దె నాగరాజులు అత్యాచారయత్నానికి ఒడిగట్టారని.. అంతే కాకుండా అరిస్తే చంపుతామంటూ బాలికను బెదిరించి ప్రైవేట్ పార్ట్స్ పై దాడి చేసి కారం పోసి హింసించారని.. ఆ బాధను తట్టుకోలేక బాలిక గట్టిగా కేకలు వేయడంతో వారు అక్కడ నుండి పారిపోయారని బాలిక తండ్రి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు. దీనిపై వెంటనే పోలీసులకు ఫోన్ చేసి చెప్పగా అక్కడికి వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు తమను పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయమన్నారని చెప్పారు. అయితే ఉదయం నాగన్న అనే వ్యక్తి తమ ఇంటికి వచ్చి పోలీస్ కేసు పెడితే తమను చంపేస్తామని బెదిరించడమే కాకుండా.. ఎస్సీలమైన తమను కులం పేరుతో దూసించాడని.. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అర్జీ ఇచ్చి బోరుమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించి తమకు రక్షణ కల్పించాలని.. న్యాయం జరిగేలా చూడాలకోరారు.

- 2018 –2019లో గ్రామాభివృద్ధిలో భాగంగా తాము వేసిన సీసీ రోడ్ల బిల్లులు నేటికీ రాక అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. తమకు రావాల్సిన బిల్లులు కోటిరూపాయలకు పైగా ఆగిపోయాయని దయ చేసి వాటిని ఇప్పించి ఆదుకోవాలని ప్రకాశం జిల్లా పెద్దబొమ్మలాపురం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- విశాఖ జిల్లా ఆనందపురం మండలంలో తాము కొనుగోలు చేసిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వమంటే అధికారులు ఆఫీసు చుట్టూ తిప్పుకుంటున్నారని దీనిపై అనేక మార్లు అర్జీ పెట్టినా పట్టించుకోలేదని దయ చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోడూరి వెంకట చలపతి వేడుకున్నారు.
- గత ప్రభుత్వంలో అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం తహశీల్దార్ కార్యాలయం అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని.. ఎమ్మార్వో కోరాడ వేణుగోపాల్ అవినీతిపై పూర్తి సాక్ష్యాధారాలు తన వద్ద ఉన్నాయని.. ఎమ్మార్వోతో పాటు కార్యాలయంలో అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోన బాబురావు అనే వ్యక్తి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.
- శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలానికి చెందిన మంగా చంద్ర శేఖర్ విజ్ఞప్తి చేస్తూ.. తాము కోర్టులో గెలిచి రిజిస్టర్ చేయించుకున్న భూమిని వైసీపీ నేతలు ఆక్రమించుకొని ఇబ్బంది పెడుతున్నారని.. వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తమ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని భూమిని కబ్జా నుండి విడిపించాలని విజ్ఞప్తి చేశారు
- బాపట్ల జిల్లా అద్దంకి పట్టణానికి చెందిన చిన్ని శేషారావు విజ్ఞప్తి చేస్తూ.. రూ. 13 లక్షలకు పైగా డబ్బులు ఇచ్చి అంజనేయులు అనే వ్యక్తి వద్ద ఇంటిని కొనుగోలు చేశానని.. తరువాత అతను ఇంటిని ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని.. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని.. దయ చేసి తన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

# కిషన్ రెడ్డికి నగరాభివృద్ధిలో బాధ్యత లేదా?

- కేంద్రాన్ని భిక్ష అడగగడం లేదు
- ఒక పార్టీ మరో పార్టీతో చర్చించి హామీలిస్తాయా?
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం
- ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్:** రాష్ట్ర అభివృద్ధిలో ఒక తెలంగాణ బిడ్డగా తన వంతు కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరితే ఆయన బాధ్యతా రాహిత్యంగా తప్పించుకునేలా మాట్లాడుతున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా? నేనా? అంటూ వ్యాఖ్యానించారు. మత చిచ్చు పెట్టే బీజేపీ తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు. పరమత సహనంతో మెలిగే తెలంగాణలో బీజేపీ ముఖ్యమంత్రి అనే మాటను ప్రజలు కలలో కూడా ఊహించలేరు. అవన్నీ పగటి కలలే.

కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ బిడ్డలుగా రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు వచ్చేలా కృషి చేయాలని కోరితే పెడర్థాలు తీస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వద్ద నిధులు లేవని.. మమ్మల్ని అడిగి హామీలిచ్చారా..? అంటూ కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం. రాజకీయాల్లో ఒక పార్టీ మరో పార్టీతో చర్చించి హామీలిస్తాయా?

తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని భిక్ష అడగగడం లేదు. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు పొందడం మా హక్కు అని అడిగితే చులకనగా మాట్లాడుతారా? రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిన కేంద్రం రాష్ట్రంపై వివక్ష చూపిస్తుంటే, మౌనం వహించిన కిషన్‌రెడ్డి బాధ్యతా రాహిత్యంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం దురదృష్టకరం.

రాష్ట్రాల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రాలకు సహకరించాల్సిన కేంద్రం విశ్వ నగరంగా రూపొందుతున్న హైదరాబాద్‌లో ఓఆర్ఆర్, మెట్రో కోసం నిధులు కేటాయించమని కోరడం తప్పా..? అందుకు సహకరించాల్సిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యతల నుంచి తప్పించు కుంటూ వ్యాఖ్యానిస్తు న్నారు. హైదరాబాద్ నగరం నుండి ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్న కిషన్ రెడ్డికి నగరాభివృద్ధిలో బాధ్యత లేదా?

రాష్ట్ర అభవృద్ధి కోసం గొంతెత్తడం బ్లాక్‌మెయిల్ రాజకీయాలా? ఒక రాష్ట్రంపై వివక్ష చూపుతూ తమకు కావాల్సిన రాష్ట్రాలకు అధికంగా ప్రాజెక్టులు, నిధులు కేటాయించే బీజేపీ వారికే తెలుసు బ్లాక్ మెయిల్ రాజకీయాలు. తాను ప్రజలకు జవాబుదారీగా ఉంటానని కిషన్ రెడ్డి అన్నారు. మేము అదే చెబుతున్నాం. ఆయన ప్రజలకు జవాబుదారీగా ఉంటూ రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు ప్రాజెక్టులు తెచ్చేందుకు కృషి చేయమని కోరుతున్నాం.

బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ పదేళ్లలో రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నిధులు ఎన్ని కేటాయించింది ? ఎన్ని ప్రాజెక్టులు కేటాయించింది? రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రావాల్సిన ప్రాజెక్టులు, సంస్థలకు ఎందుకు మెకాలడ్డుతోంది? వీటిపై చర్చించేందుకు తెలంగాణ బీజేపీ సిద్ధమా? అని సవాలు విసురుతున్నాం.

# మిషన్ లేదు... మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే..!

- కూటమి బడ్జెట్‌పై షర్మిలా పెదవి విరుపు

**విజయవాడ, మహానాడు:** కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం... కేటాయింపులు శూన్యం. అంతా అంకెల గారడి, అభూత కల్పన. దశ దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు. సూపర్ సిక్స్ పథకాలకు తిలోదకాలు పలికారని ఆరోపించారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే..



ఇతర హామీలకు ఎగనామం పెట్టారు. ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్‌తోనే నిరూపితం అయ్యింది.

సూపర్ సిక్స్ – సూపర్ ఫ్లాప్. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే.. రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయం. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే .. ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే దాదాపు రూ.3వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా ?

దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లు. బడ్జెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు. కోటిన్నర లబ్ధిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి.. నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారు.

రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారు.

రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం మీ అవివేకానికి నిదర్శనం. రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారు. ఈ బడ్జెట్‌లో విజన్ లేదు, విజ్ఞం లేదు, కేవలం ఇంద్రజాలమే. మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే.

# 'హాయి'గా చదువులు!

- ప్రభుత్వ స్కూళ్ళ ఉచిత విద్యుత్!
- చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం
- అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ కు నిర్ణయం
- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు
- మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ



**అమరావతి, మహానాడు:**

రాష్ట్రంలో రానున్న అయిదేళ్ళో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తేవాలన్న మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై వత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది.

సూపర్ – 6 అమలులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది.

ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు.

రాష్ట్రంలోని అయిదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్ -100 యూనివర్సిటీలో ఏపీ విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోంది.

మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో మన విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్‌లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణశాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఏపీ ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటుచేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బీసీ విద్యార్థుల కోసం నాలుగు కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.




# వైసీపీ నుండి టీడీపీలోకి..

- కేంద్ర కార్యాలయంలో టీడీపీ పార్టీ కండువా వేసుకున్న వైసీపీ నేతలు
- పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**మంగళగిరి, మహానాడు:** ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అనే నినాదంతో పనిచేస్తున్న పార్టీ టీడీపీ.. గత అరాచక పాలనలో ప్రజలతో పాటు ఆ పార్టీ నేతలు కూడా విసిగి వేశారిపోయారు. దాచుకో, దోచుకో తినుకో అనే నినాదంతో వారు ముందుకు సాగారు.. ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి అభివృద్ధిని పాతి పెట్టారు.. దుష్ట చతుష్టయాలను జగన్ రెడ్డి రాష్ట్ర నలుమూలల పెట్టి.. ల్యాండ్, శ్యాండ్, వైన్ మైన్ అంటూ దేన్ని వదలకుండా దోచుకున్నారు.. అందుకే ఆ పార్టీని ప్రజలు పాతాళానికి తొక్కేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా రంజక పాలన నడుస్తోంది. ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా పాలన సాగుతోంది. దీంతో ప్రజా పాలనకు ఆకర్షితులైన పలువురు వైసీపీ నేతలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారు.

తాజాగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, పార్టీ సీనియర్ నాయకులు పోలన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ద్వారకా తిరుమలకు చెందిన వైసీపీ ముఖ్య నాయకులు టీడీపీ కండువా కప్పుకున్నారు. వైసీపీ జెడ్‌పీటీసీ శ్యామ్యూల్, మండల పార్టీ ప్రెసిడెంట్ లంకా సత్యనారాయణ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మాజీ సొసైటీ అధ్యక్షులు తూమపాటి సత్యనారాయణతో పాటు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ప్రజల సంక్షేమానికి పాటుపడాలని.. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు.



# రాష్ట్ర ప్రగతికి ఊతమిచ్చేలా బడ్జెట్

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ లో అన్ని రంగాలు, వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించడం మంచి పరిణామమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. అభివృద్ధి – సంక్షేమాల కలబోతగా బడ్జెట్ ను రూపొందించిడంతో బడ్జెట్ కేటాయింపుల్లో సమతుల్యత కనిపిస్తోంది... అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషకరమన్నారు.

అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధుల కేటాయింపుల ద్వారా ప్రజలకు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు – సూపర్ సిక్స్ అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం.. మళ్లీ రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించేలా, మౌలిక సదుపాయాల కల్పనకు ఊతమిచ్చేలా బడ్జెట్ లో కేటాయింపులున్నాయి... 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి రవాణా శాఖతో కలిపి రహదారులు అండ్ భవనాల శాఖకు 8,785 కోట్ల కేటాయింపులు చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వానంగా మారడంతో ప్రజలు అయిదేళ్ళపాటు నరకయాతన అనుభవించారన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 90 శాతంపైగా రోడ్ల మరమ్మతులను కేవలం మూడు నెలల్లో చేపట్టగలిగాం.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని రోడ్లను తీర్చిదిద్దడం ద్వారా ఆర్ అండ్ బి శాఖకు పూర్వవైభవం తీసుకొస్తాం.. రాష్ట్రంలో రహదారులు అండ్ వంతెనల పునర్నిర్మాణ ప్రాజెక్టుల క్రింద 2,522 కి.మీ రహదారుల విస్తరణ పనులు.. 464 వంతెనల నిర్మాణ/పునర్నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నాం.. రాష్ట్రంలో రహదారులు వంటి కీలక రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పెట్టుబడులు ఆకర్షించేందుకు, టూరిజం వంటి రంగాల అభివృద్ధికి దోహదమవుతోందన్నారు.

# రూ.2,010 కోట్ల విలువైన 7,797 జె.జె.ఎల్.పనులకు క్యాబినెట్ ఆమోదం

- మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి, మహానాడు:** జల్ జీవన్ మిషన్ కింద రూ.2,010 కోట్ల విలువైన 7,797 పనులను చేపట్టేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార అండ్ పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ పనులన్నింటినీ తొమ్మిది మాసాల కాలంలో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని కూడా నిర్దేశించినట్లు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ మీడియా పాయింట్ వద్ద మంత్రి పాత్రికేయులతో మాట్లాడారు. ఈ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.



అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యత ప్రతిబింబించే విధంగా వార్షిక బడ్జెట్‌ను ఉభయ సభల్లో ప్రవేశ పెట్టడమైందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని అధిగమించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టినట్టు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నెలకు రూ. 28 వేల కోట్లను పింఛన్లకు వెచ్చిస్తున్నట్టు తెలిపారు.

గృహ నిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వం యూనిట్ కాస్టుగా రూ.1,80,000 చెల్లిస్తే ప్రస్తుతం యూనిట్ కాస్ట్ ను రెండు లక్షల 50 వేలు గా నిర్ణయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఎస్సీలకు 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు, బీసీలకు లక్ష రూపాయలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెల్పిందన్నారు. గత ప్రభుత్వం చెల్లించిన రూ.1,80,000 లో కూడా రూ.30 వేలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి మిగిలిన మొత్తం కేంద్ర ప్రభుత్వం నుంచే ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్ళనిర్మానాన్ని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు.

ముఖ్యమంత్రి పేదల పక్షాన నిలబడటమే కాకుండా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణ పూర్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇళ్ళ నిర్మాణానికి అదనపు సాయం అందించటం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 4,135 కోట్ల భారం పడిందన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

10

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 01, మార్చి 2025


# నాటకాలొద్దు... నిజాలు మాట్లాడండి

◆ వైసీపీ నేతలకు మంత్రి డోలా హితవు



**అమరావతి, మహానాడు:** వెలుగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదు... గత 5 ఏళ్ళలో మీరు వెలుగొండ ప్రాజెక్టుకి ఏం చేశారు? నాడు ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేశామన్న వారు నేడు నిధుల గురించి మాట్లాటడం ఏంటి? జగన్ జిల్లా ప్రజలను మోసం చేశారని వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఒప్పుకున్నందుకు సంతోషమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేఖర్లతో మాట్లాడారు. చంద్రశేఖర్..నువ్వు వెలిగొండ కోసం పాదయాత్ర చేయాల్సిన అవసరం లేదు. వైసీపీ ఎమ్మెల్యేలకు చేతనైతే ముందు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సవాల్ చేశారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. వెలిగొండకు ఇప్పుడు కేటాయించిన నిధులతో పనులు వేగవంతం చేస్తాం. మళ్ళీ మరిన్ని నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేస్తాం. వైసీపీ ఎమ్మెల్యేలు నాటకాలు మాని ఇకనైనా నిజాలు మాట్లాడాలి.

## సీఎం చంద్రబాబు పాలనలో

# విద్యకు పెద్దపీట!

◆ మంత్రి నారా లోకేష్



**అమరావతి, మహానాడు:** ఏపీలో పాఠశాల విద్యను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించడం విప్లవాత్మకమైన నిర్ణయమని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులపై వత్తిడి తగ్గిస్తుంది.

సూపర్ - 6 హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాం. రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతివరకు చదువుకునే ప్రతివిద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపజేస్తాం. ఈసారి బడ్జెట్ లో పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు వెరసి 34,311 కోట్లు (గత ఏడాది కంటే రూ.2076 కోట్లు అధికం) కేటాయించడం ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతంలో చేయడంలో మా చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు.

రానున్న అయిదేళ్లలో ఏపీ మోడల్ విద్యావ్యవస్థను తీసుకురావాలన్న నా సంకల్పానికి బడ్జెట్ లో తాజాగా కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయి. రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షణీయం. దీంతో ఏపీ యువత అంతర్జాతీయస్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆస్కారమేర్పడుతుందని మంత్రి పేర్కొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు పునాది ఈ బడ్జెట్!

◆ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



**భీమవరం, మహానాడు:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల బడ్జెట్ ప్రవేశపెట్టిందని, పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యుత్తమమైన బడ్జెట్ ఇది అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పందించారు. పేదల సంక్షేమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం 3.2 లక్షల కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం, తెలుగు భాష అభివృద్ధికి 10 కోట్లు కేటాయించడంతోపాటు సూపర్ సిక్స్ పథకాల అమలుకు పూర్తిస్థాయి నిధులు బడ్జెట్ లో కేటాయించడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.

గతంలో కంటే మెరుగ్గా పరిశ్రమల కోసం స్పీడ్ ఆఫ్ డూయింగ్ అనే నినాదం, పర్యాటక రంగానికి పరిశ్రమల హోదా కల్పించడం, రహదారుల నిర్మాణం కోసం 4,220 కోట్లు కేటాయింపు, వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు వంటివి చూస్తుంటే గత ప్రభుత్వంలా ఓట్ల కోసం కాకుండా రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన అత్యుత్తమమైన బడ్జెట్ అని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో అన్ని రంగాలకు చేయూత

◆ మంత్రి సత్యకుమార్ యాదవ్



**అమరావతి, మహానాడు:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్ష బడ్జెట్... గత ప్రభుత్వ తీవ్ర ఆర్థిక విధ్వంస పాలన కారణంగా రాష్ట్రం నష్టపోయింది... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రంగాల వారికీ చేయూత ఇచ్చే విధంగా బడ్జెట్ ప్రవేశ పెట్టారని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆరోగ్య వైద్య శాఖ కి పెద్ద పీట వేశారు.. ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనటానికి నిదర్శనమని తెలిపారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... 19 వేల కోట్ల రూపాయలు ఆరోగ్య శాఖా కి కేటాయించడం మంచి పరిణామం. 2023-24 గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కంటే ఆరోగ్య శాఖ కి ఎక్కువ కేటాయించారు. మూల ధన వ్యయానికి పెద్ద పీట వేశారు. గత ప్రభుత్వం తో పోలిస్తే అత్యధిక ప్రాధాన్యం కూటమి ప్రభుత్వం ఇచ్చింది.

### ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమాలకి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే బడ్జెట్.

సమాజంలోని అన్ని వర్గాల వారికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసింది. గ్రామీణ, పట్టణ అభివృద్ధి కొరకు బడ్జెట్ కేటాయించారు. మూలధన వ్యయం మీద ఎక్కువ శ్రద్ధ పెట్టి బడ్జెట్ ని ప్రవేశపెట్టారు. రెవిన్యూ లోటు తగ్గించే ప్రయత్నం. కూటమి ఇచ్చిన హామీలని నెరవేర్చే దిశగా కేటాయింపులు జరిగాయి. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల సిద్ధాంతంతో ప్రభుత్వం ముందుకి వెళుంది. మాతృభాషకి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో అంత ప్రాధాన్యం ఇచ్చారు. గత ప్రభుత్వం మాతృభాషని చంపేశారు. రాజ్యాంగ విరుద్ధంగా గత ప్రభుత్వం పనిచేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాతృభాష పరిరక్షణ కొరకు బడ్జెట్ కేటాయించారు.

# జగన్ విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు...

◆ బడ్జెట్‌పై మంత్రి రామానాయుడు సంతృప్తి



**అమరావతి, మహానాడు:** అణుబాంబు విస్ఫోటనం నుండి హిరోషిమా, నాగసాకి తట్టుకుని మళ్లీ ఎలా అభివృద్ధి చెందిందో, అదేవిధంగా జగన్ విధ్వంసం నుండి నిర్మాణం వైపు నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ స్ఫూర్తి దాయకంగా ఉందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బడ్జెట్ లో ఇరిగేషన్ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు గోదావరి జలాలు ప్రవహించేలా బడ్జెట్ కేటాయుంపులు ఉన్నాయని చెప్పారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు పెద్ద పీట వేస్తూ నిధులు కేటాయుంపు జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన, ఫ్లోరైడ్ బాధితులున్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ పూర్తి చేయడం ద్వారా, ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేరుతుందన్నారు.

# పర్యాటక రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు భేష్

◆ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి:** రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. 2025-26 సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో పర్యాటక రంగం అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని తెలిపారు. శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ. 469 కోట్లు కేటాయింపులు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో ఉద్యోగాల కల్పనపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగం చోదక యంత్రంగా పని చేయనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక ప్రగతిలో పర్యాటక రంగానికి క్రమక్రమంగా ప్రాధాన్యత పెరుగుతోందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ విస్తృతంగా ఉపాధి కల్పిస్తోన్న ఏకైక రంగం పర్యాటక రంగం అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు.

స్థూల జాతీయోత్పత్తికి పర్యాటక రంగం ఊతమిస్తుందని వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్ ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో పర్యాటక స్థలాల్లో మౌలిక వసతుల మెరుగుపై దృష్టి పెట్టామన్నారు. అఖండ గోదావరి, గండికోట వంటి ఐకానిక్ పర్యాటక ప్రాజెక్టులతో రాష్ట్ర ఖ్యాతి మరింత పెరుగనుందన్నారు.



ఈ సందర్భంగా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో పర్యాటక రంగానికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందిస్తుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడం సంతోషకరమని, ఎన్నికల మేనిఫెస్టో అమలు చేసే లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు జరపడం ఆనందించదగ్గ విషయమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

తెలుగు భాష ప్రాశస్త్యాన్ని తరతరాలకు అందించాలన్న సదుద్దేశంతో తెలుగు భాషాభివృద్ధి ప్రచారం కోసం బడ్జెట్ లో ప్రత్యేక నిధుల కేటాయింపు సంతోషకరమని మంత్రి దుర్గేష్ అన్నారు. తెలుగు భాష వికాసం కోసం కూటమి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందనడానికి ప్రత్యేక కేటాయింపులే నిదర్శనమని వివరించారు.

భాషా, కళా సాంస్కృతిక వైభవం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనడానికి ఈ కేటాయింపులే తార్కాణమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం తెలుగును చిన్నచూపు చూడటం, విస్మరించడం బాధాకరమని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తెలుగు భాష పరిరక్షణకు కట్టుబడి ఉండటం అందులో భాగంగా తెలుగు భాషాభివృద్ధికి పెద్దపీట వేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో తెలుగు వెలుగుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# బడ్జెట్... లెక్కలు ఫుల్, ఖజానా నిల్!

◆ ప్రజలను మభ్యపెట్టడానికి చేసిన ఓ పెద్ద ప్రయత్నం

◆ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శ

**విజయవాడ, మహానాడు:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో లెక్కలు ఫుల్ గా ఉండగా ఖజానా నిల్ గా ఉందని, 3,22,359 కోట్ల భారీ బడ్జెట్ ను ప్రతిపాదిస్తే రెవిన్యూ లోటు 33,185 కోట్లు, ద్రవ్యలోటు 79,926 కోట్లు గా ఉందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంత లోటును ఎలా పూడుస్తారు? అప్పులు చేస్తారా? ఆస్తులు అమ్ముతారా? లేక ప్రజలపై భారం మోపుతారా? దీనిపై స్పష్టతేదీ? ఆనాడు జగన్ హయాంలో 4 లక్షల 21 వేల 201 కోట్ల రూపాయలు అప్పు చేశారని బడ్జెట్లో చెప్పారు. మరిప్పుడు 7 లక్షల కోట్లకు పైగా అప్పులు చేస్తున్నారన్నారు.

వ్యవసాయ రంగానికి, నీటిపారుదల రంగానికి ప్రాధాన్యతే ఇవ్వలేదు. సాగునీటి రంగానికి కనీసం 10% కేటాయింపులు ఉండాలి. అంటే లెక్క ప్రకారం 32 వేల కోట్లు కేటాయించాలి. సాగునీటికి కేటాయించింది కేవలం 11,314 కోట్లు మాత్రమే. 3.5% కూడా లేదు. పోలవరం కాకుండా రాష్ట్రంలో సాగునీటికి 77,845 కోట్ల రూపాయలు కావాలి. ఒక్క రాయలసీమకే 40,480 కోట్లు అవసరం. ఈ అరకొర కేటాయింపులతో కచ్చితంగా రాయలసీమకు అన్యాయం జరుగుతుంది. ధరల స్థిరీకరణకు 4,500 కోట్లు అవసరం. కానీ 300 కోట్లే కేటాయించారు. గిట్టుబాటుధరల్లేక రైతులు అల్లాడుతుంటే, ఈ




నిధులు సరిపోతాయా? అని రామకృష్ణ ప్రశ్నించారు.

అన్నదాత సుఖీభవకు 10,400 కోట్లు అవసరం కాగా 6,300 కోట్లు మాత్రమే కేటాయించారు. కౌలు రైతులను పూర్తిగా విస్మరించారు.

ఉచిత బస్సును అటకెక్కించారు. ప్రతినెలా మహిళకు 1500 ఇస్తామన్నారు. బడ్జెట్లో ప్రస్తావించనే లేదు. ప్రతి నెలా నిరుద్యోగ భృతి 3000 ఇస్తామన్నారు. దీనికి అతీగతీలేదు. బీసీలకు 50 ఏళ్లు దాటితే పెన్షన్, చంద్రన్న బీమా పథకాలనూ పక్కనపెట్టేశారు. ఆటో,టాక్సీ, లారీ డ్రైవర్లకు ఏటా 15000 ఇస్తామని ప్రకటించారు. అదీలేదు. లాయర్లకు నెలకు 10 వేలు, కాపు సంక్షేమానికి 15,000 కోట్లు, పెళ్లికానుక లక్ష రూపాయలు ఇస్తామని డాంబికాలు పలికారు. వాటిని పూర్తిగా మర్చిపోయారని దుయ్యబట్టారు.

ఇక తల్లికి వందనం, దీపం పథకాల్లోనూ భారీ కోత విధించారు. తల్లికి వందనానికి 25 వేల కోట్లు కావాలి. కానీ, కేవలం 9,400 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. కోటీ 55 లక్షల మంది దీపం లబ్ధిదారులను 90 లక్షలకు కుదించడమే గాక, బడ్జెట్లో 4 వేల కోట్లను కాస్త 2,601 తగ్గించేశారు. డ్వాక్రా మహిళలకు 10 లక్షల వరకూ సున్నా వడ్డీకి రుణమిస్తామని ప్రకటించిన కూటమి ఈ బడ్జెట్లో దానిపై ఒక్క మాటా చెప్పలేదు. అంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ 2025-26 బడ్జెట్లో కానరాలేదు. ఇక ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించినట్లేనా? కూటమి పాలనలో ఏపీ చరిత్రలోనే రికార్డు స్థాయి అప్పులకు రంగం సిద్ధమైందని ఈ బడ్జెట్ స్పష్టంగా చెపుతోంది. గాలి బడ్జెట్‌ను గొప్ప బడ్జెట్‌గా కీర్తిస్తున్న కూటమి నేతలు ఊహల నుంచి వాస్తవాల్లోకి రావాలి. పైగా దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన మోదీని పదేపదే కీర్తించడం మరీ విడ్డూర మన్నారు.

# బడ్జెట్‌లో బడుగులకు అధిక ప్రాధాన్యం సంతోషం

◆ మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి, మహానాడు:** 2025-26 బడ్జెట్ ఉత్తమంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలు లక్ష్యంగా బడ్జెట్ కేటాయిం పులు ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతున్నాయి. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్లకు బడ్జెట్ కేటాయింపులు అభినంద´నీయం.

గత ఐదేళ్లు బీసీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. చేతివృత్తుల వారికి అండగా నిలిచే ఆదరణ పథకాన్ని నిలిపివేసి బీసీలను అన్యాయం చేశారు. నేడు మళ్ళీ ఆదరణ పథకానికి బడ్జెట్ కేటాయించి, పథకాన్ని పునఃప్రారంభించడం సంతోషంగా ఉంది. గతంలో సంక్షేమానికి నిధులు కేటాయించి ఇతర అవసరాలకు మళ్లించి బడుగు బలహీనర్గాలను దగా చేశారు. కానీ నేటి బడ్జెట్లో ప్రధానంగా బడుగు బలహీనర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉంది. బడ్జెట్లో బీసీల కోసం చేసిన కేటాయింపులు కూటమి ప్రభుత్వం బీసీలకు ఏ స్థాయి ప్రాధాన్యం ఇస్తుందో మరోసారి నిరూపించారు. బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు కేటాయించడం శుభపరిణామం.

బీసీల అభివృద్ధికి దోహదం చేసేలా బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యం ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి రాష్ట్రంలోని బీసీలందరి తరపున ధన్యవాదాలు. పోలవరం, అమరావతి వంటి అభివృద్ధి, గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపులు అభినందనీయం. సారా రహిత రాష్ట్రమే లక్ష్యంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం కోసం కూడా ప్రత్యేకంగా నిధుల కేటాయింపు సంతోషంగా ఉంది.

ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని విజన్ 2047లక్ష్యం వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకం పెరిగింది.

# అంకెల గారడీలా రాష్ట్ర బడ్జెట్!

◆ వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్సీల ధ్వజం

**అమరావతి, మహానాడు:** కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీలా ఉందని వైయస్ఆర్సీపీకి చెందిన శాసన మండలి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం సభ వాయిదా తరువాత అసెంబ్లీ బయట వైయస్ఆర్ సీపీకి చెందిన ఎమ్మెల్సీలు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వాన్ని దూషించడం, సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ లను పొగడ్తలతో ముంచెత్తడానికే బడ్జెట్ ప్రసంగంలో ప్రాధాన్యత ఇచ్చారని వారు మండిపడ్డారు. ఎన్నికల హామీల అమలుకు సంబంధించిన అంశాలు లేకుండా, అరకొర కేటాయింపులతోనే బడ్జెట్ ను ఆత్మస్తుతి-పరనిందతో ముగించారని అన్నారు. ఎవరెవరు ఏమన్నారంటే..

### బడ్జెట్ పేరుతో మరోసారి వంచన : బొత్స

గత ప్రభుత్వాన్ని దూషిస్తూ... సీఏం, ఆయన తనయుడిని ప్రశంసలతో ముంచెత్తుతూ... కూటమి ప్రభుత్వం తాజా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. చట్టసభల్లో సభ్యుడుగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఎప్పుడూ ఇలా పొగడ్తలతో బడ్జెట్ ను ముంచేయడం చూడలేదు. ఇటువంటి సంప్రదాయం కొత్తగా ఉంది. బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు ఇన్నిసార్లు చంద్రబాబు, లోకేష్ లను పొగడటం చేశారో అర్థం కాలేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై కేటాయింపులు ఎక్కడా లేవు. ప్రభుత్వం ప్రజలను మళ్ళీ మోసం చేసింది. సూపర్ సిక్స్ అంటూ గొప్పగా ప్రజలను నమ్మించారు.

### ఉత్పాదక రంగానికి కేటాయింపులు లేవు: కుంభా రవిబాబు

అంకెలే తప్ప అభివృద్ధి కనిపించని బడ్జెట్ ఇది. బడ్జెట్ అనేది భవిష్యత్ తరానికి సంబంధించి ఆలోచనలతో కూడుకున్నదై ఉండాలి. ఏ రంగంలోనూ స్పష్టత లేకుండా కేవలం రూ.3.26




లక్షల కోట్లు అంటూ అంకెలను ప్రకటించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా లేవు. మూలధన వ్యయం గురించి చాలా అస్పష్టంగా పొందుపరిచారు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే దానివల్ల అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ బడ్జెట్ లో ఉత్పాదకరంగాన్ని పూర్తిగా విస్మరించారు.

### మహిళలను వంచించిన కూటమి ప్రభుత్వం: వరుదు కల్యాణి

రాష్ట్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారు. గత బడ్జెట్ లోనూ దారుణంగా ప్రజలను మోసం చేశారు. పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్ లో అయినా హామీల అమలుకు కేటాయింపులు చేస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులను మోసం చేశారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్. మహిళలకు సూపర్ సిక్స్ లో పెద్దపీట వేస్తున్నామని హామీలు ఇచ్చారు. కానీ నేడు బడ్జెట్ లో వాటికి సంబంధించిన కేటాయింపులు కనిపించడం లేదు. మేనిఫేస్టోలో పెట్టిన ఏ అంశాన్ని అమలు చేసే పరిస్థితి లేదు. మహాశక్తి పథకంపై ఎంతో గొప్పగా చెప్పుకున్నారు. గత బడ్జెట్ లో మహాశక్తి పథకానికి నిధులు కేటాయించేశామంటూ హోంమంత్రి ఆర్భాటంగా సభలో మాట్లాడారు. గత బడ్జెట్ లోనూ, ఈ రోజు పూర్తిస్థాయి బడ్జెట్ లోనూ ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

### సంక్షేమానికి కేటాయింపులు ఏవీ?: బొమ్మి ఇజ్రాయేల్

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఏ మేరకు కేటాయింపులు చేసిందో ఈ బడ్జెట్ లో స్పష్టత ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి. ఆర్భాటంగా రూ.3.20 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం అప్పులతో ముంచేసిందంటూ ఆరోపణల చేస్తున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల నాటికే రూ.1.19 లక్షల కోట్లు అప్పులు చేశారు. వీటిని ఏ పథకానికి వినియోగించారు? ఎన్నికల్లో ప్రతి విద్యార్థికి రూ.15వేలచొప్పున తల్లికి వందనం ఇస్తామన్నారు. గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టారు. ఈ ఏడాది కూడా తక్కువగా కేటాయింపులు చేశారు. చేనేత కార్మికులు సంబంధించిన కేటాయింపులు లేవు.

### ఉద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం: పర్వతరెడ్డి

గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారు. 2019లో జగన్ ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారు. 23 శాతం పీఆర్సీని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ లో ఐఆర్ ప్రకటిస్తారు, పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. కానీ ఎక్కడ దానిపై ప్రస్తావన లేదు. నిరుద్యోగులకు సంబంధించి మెగా డీఎస్సీ అని ప్రకటించి, ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కొత్త ఉద్యోగాల గురించి ఎక్కడా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు.

రాష్ట్రంలో వీసీల రాజీనామాలపై మంత్రి నారా లోకేష్ కు ఆధారాలు ఇస్తామని చెప్పాం. 19 మంది వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు. మూడో తేదీన అన్ని ఆధారాలను సమర్పించబోతున్నాం.

జనం గుండె చప్పుడు
మహానాడు
11
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 01, మార్చి 2025

# సంపన్నులుగా రైతులు... కూటమి ధ్యేయం!

- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, మహానాడు:** దేశం, రాష్ట్రం అభివృద్ధికి దోహదపడేది వ్యవసాయ రంగం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో భాగంగా వ్యవసాయ బడ్జెట్‌ను ఆయన శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రైతులకు మనసారా నమస్కరిస్తూ వ్యవసాయ బడ్జెట్‌ను సభ ముందుంచారు. ప్రధాన వనరైన వ్యవసాయాన్ని ప్రాథమిక రంగంగా గుర్తించామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రైతులను స్థితిమంతులుగా చూడాలని ఆకాంక్షిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. వికసిత్ భారత్ 2047కు అనుసంధానంగా ఏపీని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని



మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు.

# ఆంధ్రుల ఆకాంక్షల బడ్జెట్!

- ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్



**అమరావతి, మహానాడు:** కూటమి బడ్జెట్... ఆంధ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి నిర్మాణానికి, వ్యవసాయ రంగ అభివృద్ధి ప్రథమ ప్రాధాన్యంగా దేశానికి అన్నం పెడుతున్న రైతన్నకు భరోసాగా ఉంది. పోలవరం నిర్మాణంతో పాటు వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ రూపకల్పన చేశారంటూ కూటమి ప్రభుత్వానికి టీడీపీ సీనియర్ నేత, పొన్నూరు శాసన సభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ధన్యవాదములు తెలిపారు.

# అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్!

- మంత్రి టీజీ భరత్



**అమరావతి, మహానాడు:** అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బడ్జెట్‌పై మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సూపర్ సిక్స్ హామీలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కేటాయించినట్టు తెలిపారు. అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించారని చెప్పారు. ప్రధానంగా ఇండస్ట్రీయల్ డిపార్ట్‌మెంట్‌కు రూ.3,156 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం దిశగా ముందుకు తీసుకువెళుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయడంతోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ రూపకల్పనలో సీఎం చంద్రబాబు దార్శనికత స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

# బడ్జెట్‌తో రాష్ట్ర ప్రగతి పరుగులు

- ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు, మహానాడు:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేలా ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా, మున్సిపాల్టీలు, తెలుగు భాషాభివృద్ధి వంటి అంశాలపై కీలక విధాన నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి 48,340 కోట్ల రూపాయలను కేటాయించి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని కూటమి ప్రభుత్వం నిరూపించుకుందన్నారు.

# కొమ్మలపాటిని శ్రీధర్‌ని అభినందించిన సీఎం

**నరసరావుపేట, మహానాడు:** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి మద్దతుగా పనిచేసిన



తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ను పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కొమ్మాలపాటి శ్రీధర్ కలిశారు. పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలింగ్ తీరు, పోలైన ఓట్లు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు కి వివరించారు.

## జనసేనపార్టీ ఆవిర్భావ సభ

# విజయవంతం చేద్దాం

- శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వరావు

**పిఠాపురం, మహానాడు:** పిఠాపురంలో మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని ఆ పార్టీ నేతలు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరావు అన్నారు. ఈ మేరకు వారు శుక్రవారం పార్టీ శ్రేణులతో ఇక్కడ సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజక వర్గాలలో ఉన్న జిల్లా కమిటీ, పట్టణ సభ్యులు, మండల, పట్టణ, వార్డు




అధ్యక్షులు పాల్గొన్నారు. జన సైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి వచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సంకురి శ్రీనివాసరావు, నిమ్మల రమణ, ఆయ్ శెట్టి శ్రీనివాస రావు, జిల్లా, నగర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల నిధులు ఆయా మున్సిపాలిటీ అభివృద్ధికే..

- బడ్జెట్‌లో 'మున్సిపల్'కు కేటాయింపులు సంతోషం
- గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా అతలాకుతలం
- 'అమరావతి'పై అవాస్తవాలతో ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం
- ఇంజినీర్ల కమిటీ నిర్ణయం మేరకే టెండర్ ధరల నిర్ధారణ
- ఎన్నికల కోడ్‌తో అమరావతి పనులు ఆలస్యం
- మార్చి 10 తర్వాత పనులు ప్రారంభం
- మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**అమరావతి, మహానాడు:**

గత ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ, సరైన ప్రణాళిక లేకపోవడంతో రాష్ట్రం అతలాకుతలమైందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. బడ్జెట్ లో మున్సిపల్ శాఖకు, సీఆర్డీఏ కు అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం పబ్లిసిటీ సెల్ లో మంత్రి నారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి పాలన చేతకాకపోవడంతో కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘ నిధులు సైతం డైవర్ట్ చేశారని దీంతో రాష్ట్రాభివృద్ధి కుంటు పడిందన్నారు. ఇక మున్సిపల్ శాఖ విషయానికి వస్తే ప్రజలు మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు ప్రజలు చెల్లించే పన్నులు చట్టం ప్రకారం స్వపరిపాలనలో భాగంగా ఆ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయవచ్చు. అంటే డ్రైయిన్లు శుభ్రం చేసుకోవడం, మంచినీటి అవసరాలకు వినియోగించుకోవడం, స్వచ్ఛతా తదితర ప్రజాపయోకర కార్యక్రమాలకు కౌన్సిల్ ఆమోదంతో ఖర్చు చేసుకోవచ్చు. అయితే గత ప్రభుత్వం స్వపరిపాలనకు చరమగీతం పాడుతూ సీఎఫ్ఎంఎస్ కు మళ్లించడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో కనీసం బ్లీచింగ్ కొనటానికి కూడా నిధులు లేక అల్లాడిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలా అన్ని డిపార్ట్ మెంట్ లను ఆర్థికంగా సర్వనాశనం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కోక్క సమస్యను పరిష్కరించుకుంటూ ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నారన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది ఏప్రియల్ ఒకటి నుంచి ఏ మున్సిపాల్టీలో ప్రజలు చెల్లించే పన్నులు ఆ మున్సిపాల్టీ నే ఖర్చు



చేసుకునే అవకాశం కల్పించాం.

మున్సిపల్ శాఖకు బడ్జెట్ లో పెద్దపీట వేస్తూ రూ. 13,862 కోట్లు కేటాయించడం పై మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. అందులో రూ. 6 వేల కోట్లు సీఆర్డీఏకు కేటాయించారని, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ లో పేర్కొన్న ఎన్టీయార్ భరోసా పెన్షన్లు, దీపం పథకం-2 ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. ఎన్టీయార్ భరోసా ఫించన్లకు రూ. 27,518 కోట్లు, అలాగే దీపం 2 పథకం నిర్వహిణకు రూ. 2,600 కోట్లు నిధులు కేటాయించారన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఆ ఇంట్లో ఎంత మంది చదువుకునే చిన్నారులన్నా వారికి ఒక్కోక్కరికి రూ. 15వేలు ఇస్తామన్న హామీలో భాగంగా రూ. 9,407 కోట్లు బడ్జెట్ లో కేటాయింపులు చేశారన్నారు. ఈ ఏడాది మే లోపు అర్హులందరికి తల్లుల ఎకౌంట్లలో జమ చేస్తారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కు బడ్జెట్ లో రూ. 6300 కోట్లు కేటాయించారని మంత్రి నారాయణ తెలిపారు.

గత ప్రభుత్వ పాలకులు కేవలం మాటలు చెప్పి ఆర్థికంగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదాహరణకు కేంద్రం అమృత్ పథకంలో భాగంగా రూ. 8,500 కోట్లు మున్సిపల్ శాఖ ద్వారా ఖర్చే చేయలేకపోయారు. ఎందుకంటే గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్ ఇవ్వకపోవడమే కారణమన్నారు. మ్యాచింగ్ ఫండ్ 30 శాతం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడంతో ఎన్నో నిధులు వినియోగించుకోలేకపోయిన పరిస్థితి నెలకొందన్నారు.

ఒక పత్రిక అబద్ధపు రాతలను రాస్తూ, అవే నిజాలని ప్రజలను నమ్మించాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణానికి చదరపు అడుగుకు 4382 రూపాయిలు ఖర్చవుతుందని.. కానీ జగన్ పత్రికలో మాత్రం చదరపు అడుగుకు 9300 రూపాయిలు ఖర్చవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇతర అదనపు వసతులు, జీఎస్టీతో పాటు ఇతర పన్నులు కలుపుకుని మొత్తం 516 కోట్లు ఖర్చవుతుందన్నారు. ఇక మంత్రులు, జడ్జీల బంగళాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.10,042 ఖర్చు అవుతుందని రాశారు. కాని వాస్తవంగా స్వేర్ ఫీట్ కు రూ. 4,264 మాత్రమే ఖర్చవుతుందని మరీ ఇంత ఘోరంగా రాస్తున్నారన్నారు. అలాగే ఇతర సదుపాయాలకు రూ. 401 కోట్లు, పన్నులు కలుపుకొంటే రూ. 492 కోట్లు మాత్రమే అని వివరించారు. నిర్మాణంలో నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇంజినీర్ల కమిటీ నిర్ధారించిన ధరల మేరకే టెండర్లు పిలిచాం తప్ప...ఏ కాంట్రాక్టర్ కి కట్టబెట్టేందుకు చేయలేదన్నారు...

ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అమరావతి టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందన్నారు మంత్రి నారాయణ. మార్చి పదో తేదీన టెండర్లు ఖరారు చేసి ఆ తర్వాత పనులు ప్రారంభిస్తామన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్టు మంత్రి తెలిపారు. అమరావతి సీడ్ కేపిటల్ నుంచి 16 వ నెంబర్ జాతీయ రహదారికి కలిపే రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. వీటి తర్వాత మధ్యలో నిర్మాణం నిలిచిపోయిన సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి నారాయణ చెప్పారు.

# ఏ బిడ్డా విద్యకు దూరం కావద్దు

- విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
- ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర బడ్జెట్ తొలిసారి 3 లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో 3 లక్షల కోట్లు దాటింది. ఇక ఇందులో పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యాశాఖకు రూ.2,506 కోట్లు కేటాయింపులు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్టులో ఆర్థిక మంత్రి పయ్యావుల కీలక విధాన ప్రకటనలు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరుగులు పెట్టించేలా వివిధ విధాన నిర్ణయాలు ఉన్నాయని బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. విద్యా, మున్సిపాల్టీలు, తెలుగు భాషాభివృద్ధి వంటి అంశాలపై కీలక విధాన నిర్ణయాలు చేశారు.

అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్ అందించడంతో స్థానిక సంస్థలకు విద్యుత్ ఛార్జీల భారం తగ్గనుంది. కేంద్రీకృత బిల్లుల చెల్లింపుల విధానం నుంచి మున్సిపాల్టీలకు విముక్తి కలిపించారు. 2024 ఏప్రిల్ నెల నుంచి తమ బిల్లులను తామే చెల్లింపులు జరుపుకునేలా మున్సిపాల్టీలకు స్వేచ్ఛ ఇచ్చారు. మున్సిపాల్టీల్లోని చిన్నపాటి పనులకు బిల్లుల చెల్లింపులను ఆ శాఖ సెక్రటరీ ఆమోదం తెలిపే విధానాన్ని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

క్యాపిటల్ ఎక్స్‌పెడించర్ ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి పనులకు నిర్ణయించారు. ప్రోత్సాహకంగా ప్రాజెక్టుల్లో 20 శాతం మేర వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఇచ్చేలా కూటమి ప్రభుత్వం స్కీం డిజైన్ చేసింది. ప్రాజెక్టుల గ్యాప్ ఫండింగ్ స్కీం కోసం 2 వేల కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటుకు నిర్ణయించారు.

### తొలిసారిగా తెలుగు భాషకు నిధులు

తెలుగు భాషాభివృద్ధికి 10 కోట్లు కేటాయించారు. తొలి సారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. తెలుగు భాషకు తామిచ్చే ప్రాధాన్యతను తెలియచెప్పేలా నిధుల కేటాయించారు. మద్యపానం, మాదక ద్రవ్యాల



వినియోగంపై వ్యతిరేక ప్రచారం కోసం బడ్జెట్?లో ప్రత్యేక కేటాయింపులు చేసారు. నవోదయం 2.0 స్కీం కింద మద్యపాన, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం కోసం నిధుల కేటాయించారు. గత ప్రభుత్వం మద్యంపై వచ్చే ఆదాయమే ధ్యేయంగా వ్యవహరించిందని మండిపడ్డారు. మద్యపాన వినియోగం తగ్గించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టింది.

# స్వర్ణాంధ్ర సాధనకు బలమైన పునాది బడ్జెట్

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**అమరావతి, మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు బలమైన పునాదిగా రాష్ట్ర బడ్జెట్ నిలుస్తోందని ప్రభుత్వ ఛీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం... దానికి పరిష్కారాలు చూపగల ముఖ్యమంత్రి చంద్ర బాబు సామర్థ్యాలకు ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూ. 3,22, 359 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌లో అన్నిరంగాలు, అన్నివర్గాల వారికి అండగా నిలిచే ప్రయత్నం చేశారని హర్షం వ్యక్తం చేశారు.

ఒకవైపు అప్పులు, వడ్డీలకే రూ. 60 వేల కోట్లు కట్టాల్సి వస్తున్న తరుణంలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం రూ. 75 వేల కోట్ల వరకు కేటాయింపులు చేయడం ఆయా వర్గాల సంక్షేమంపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి ఉదాహరణగా పేర్కొన్నారాయన. అన్నమాట ప్రకారం తల్లికి వందనం అమలుకు రూ. 9వేల 407 కోట్లు, అన్నదాత సుఖీ భవకు రూ. 6 వేల 30 కోట్లు ఇవ్వడాన్ని సూపర్‌సిక్స్ పథకాల అమల్లో తిరుగులేని ముందడుగుగా పేర్కొన్నారు.



# జగన్ రెడ్డి దోపిడీతో డిస్కంలపై రూ. 50 వేల కోట్ల అప్పు!

- ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కోలుకుంటున్న డిస్కంలు
- పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల సమర్థ వినియోగంతో డిస్కంలపై భారం తగ్గుతోంది
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**అమరావతి, మహానాడు:**

ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం ద్వారా డిస్కంలపై అప్పుల భారాన్ని తగ్గిస్తున్నట్టు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. డిస్కంలను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన శాఖ మహారాష్ట్ర లోని ముంబై వేదికగా నిర్వహించి కీలక సమావేశంలో శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వర్చువల్ గా పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ ఎస్సో నాయక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లతో పాటు మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రులు ఈ సమావేశానికి హాజరై.. ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితులపై చర్చించారు. బకాయిల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే అంశాలపై మంత్రులు సమాలోచనలు జరిపారు. అదనపు నష్టాలు, ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిస్కంల నుంచి రావాల్సిన, ఇతర మొండి బకాయిల వసూళ్ల పై కూడా ముఖ్యంగా దృష్టి సారించాలని మంత్రులు తీర్మానించారు.

ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో డిస్కంలు ఆర్థికంగా బలపడుతున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కేంద్ర ప్రాయోజిత



పథకాలైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ లాంటి పథకాలను ఏపీ సమర్థవంతంగా వినియోగించుకొంటుందని స్పష్టం చేశారు. ఈ కారణంగా రాష్ట్రంలో డిస్కంలపై భారం తగ్గుతుందని మంత్రి గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహిస్తున్నట్టు స్పష్టం చేశారు. దీంతో విద్యుత్ కొనుగోళ్లు గతంలో పోల్చితే గణనీయంగా తగ్గాయని, అంతేగాకుండా గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించి రైతులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని తెలిపారు. అలాగే బ్యాటరీ స్టోరేజ్ కెపాసిటీని గతంలో అడిగినట్లుగా వెయ్యి నుంచి రెండు వేల మెగావాట్లకు పెంచాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం ఇస్తున్న గ్రాంట్ ను పెంచాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం లక్ష పంపు సెట్లను మంజూరు చేసిన విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి గొట్టిపాటి... వీటి సంఖ్యను నాలుగన్నర లక్షలకు పెంచాలని కోరారు. కొత్తగా ఏర్పడి, జగన్ రెడ్డి చేతిలో దోపిడికి గురైన ఈ రాష్ట్రానికి కచ్చితంగా కేంద్ర మద్దతు అవసరమని చెప్పారు.

గడిచిన ఐదేళ్లలో దోపిడి తప్ప విద్యుత్ వ్యవస్థపై కానీ సంస్కరణలపై కానీ జగన్ అండ్ కో దృష్టి పెట్టలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ. 17 వేల కోట్లు అప్పు ఉంటే.. గడిచిన ఐదేళ్లలో డిస్కంల అప్పు మరో రూ. 50 వేల కోట్లు పెరిగి మొత్తంగా రూ. 67వేల కోట్లకు చేరినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దీంతో డిస్కంలు ఆర్థికంగా సర్వ నాశనం అయినట్టు కేంద్రానికి వివరించారు.

జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను సకాలంలో చెల్లించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంలు రూ. 11,352 కోట్లు చెల్లించి పునర్జీవం పోసినట్టు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒక్క అవకాశాన్ని కూడా వినియోగించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144